రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు ;
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 77 | బుధవారం 16 - 4 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 77 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 16 WEDNESDAY APRIAL 2025 PAGES : 8 Rs :2-00

## ఢిల్లీ, ముంబై రెడ్ జోన్‌లో ఉన్నాయి... ఢిల్లీలో మూడ్రోజులు ఉంటే జబ్బు ఖాయం: గడ్కరీ



న్యూఢిల్లీ : కాలుష్యం విషయంలో ఢిల్లీ, ముంబై నగరాలు రెడ్ జోన్‌లో ఉన్నాయని, దేశ రాజధానిలో మూడు రోజులు ఉంటే అనారోగ్యం పాలవడం ఖాయమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశ రాజధానిలో నివసించే ప్రజల ఆయుర్దాయం పదేళ్లు తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఇప్పటికైనా శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, ఆర్థిక వ్యవస్థకు ఇచ్చే ప్రాధాన్యతను పర్యావరణానికి కూడా ఇవ్వాలని అన్నారు.పెట్రోల్, డీజిల్ కాలుష్యానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. వాహనాలలో ఉపయోగించే ఇంధనంలో మార్పు అవసరమని అన్నారు. భారతదేశం సుమారు రూ. 22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటోందని గుర్తు చేశారు. వాటికి ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా చేసుకొని భారత్ ముందుకు సాగుతోందని అన్నారు. విద్యుత్, నీరు, కమ్యూనికేషన్ రంగాలలో ప్రపంచస్థాయి సదుపాయాలను కల్పించడంపై దృష్టి సారించిందని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల లాజిస్టిక్ ఖర్చులు 12 శాతం లోపు ఉంటే మన ఖర్చులు 16 శాతం ఉన్నాయని అన్నారు. వచ్చే ఏడాది చివరి నాటికి మన ఖర్చులను సింగిల్ డిజిట్‌కు తగ్గించేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు పచ్చజెండా

### ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు- కొత్త అసెంబ్లీ, హైకోర్టు సహా ఇవే..!



అమరావతి: ఏపీలో ఇవాళ సమావేశమైన మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో అమరావతిలో త్వరలో చేపట్టబోయే పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అలాగే ఇప్పటికే ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ నిర్ణయం ప్రకారం ఆర్డినెన్స్ జారీకి ఆమోదం తెలిపింది. దీంతో పాటు మరికొన్ని నిర్ణయాలకూ కేబినెట్ పచ్చజెండా ఊపింది. ఇవాళ ఏపీ కేబినెట్ తీసుకున్న నిర్ణయాల్లో త్వరలో ఎస్సీ వర్గీకరణ కోసం ఆర్డినెన్స్ జారీ చేయబోతున్నారు. అలాగే కొత్తగా 617 కోట్ల ఖర్చుతో శాశ్వత అసెంబ్లీ, 786 కోట్ల ఖర్చుతో హైకోర్టు నిర్మాణాలు చేపట్టబోతున్నారు. ఈ రెండు నిర్మాణాలకు సమర్థుడైన ఎల్ 1 కాంట్రాక్టర్ కు అప్పగించాలని నిర్ణయించారు. వీటితో పాటు సీఆర్డీయే అథారిటీ తీసుకున్న మొత్తం 46 నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో వాతావరణ పరంగా ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు ఓ సంస్థ ఏర్పాటు చేయబోతున్నారు. అలాగే వరద నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, గుంటూరు , చిత్తూరు, కడప, అనంతపురం ఉమ్మడి జిల్లాలో సీనరేజీ ఫీజు వసూలు కాంట్రాక్టు గడువు పెంచే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు 6.35 ఎకరాల భూమి కేటాయించింది. కుప్పంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వ భూ మార్పిడికి ఆమోదం తెలిపింది. అలాగే నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు ఏపీఐఐసీకి భూ కేటాయింపులపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. విశాఖలోని ఐటీహిల్ -3 పైన టీసీఎస్కి 21.66 ఎకరాలు, ఉరుస క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు 3.5 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఉరుస క్లస్టర్ కు కాపులుప్పాడలో 56 ఎకరాల భూమిని కేటాయించారు. బలిమెల, జోలాపుట్ రిజర్వాయర్ల వద్ద చేపట్టాల్సిన హైడల్ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్మాణాలపై ఒడిశా తో పవర్ కన్సార్టియమ్ కు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. వివిధ ప్రాంతాల్లో పవన విద్యుత్, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటును కూడా ఆమోదించింది. తాజాగా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు చేసిన 30 వేల కోట్ల విలువైన 16 ప్రతిపాదనల్ని కేబినెట్ ఆమోదించింది. మరోవైపు రాష్ట్రంలో తాజా పరిణామాలపై కేబినెట్ లో మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. వీటిలో టీటీడీ గోశాలలో గోవుల మృత్యువాత, వక్ఫ్ చట్టం ఆమోదంపై నిరసనలు, పాస్టర్ ప్రవీణ్ మృతిపై చర్చించారు. వైసీపీ ప్రజలను రెచ్చగొట్టేప్రచారాలు చేసిందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా మతపరమైన అంశాల్లో ప్రతిపక్షం ఆరోపణలను మంత్రులు దీటుగా ఎదుర్కోలేకపో తున్నారని చంద్రబాబు క్లాస్ తీసుకున్నారు. ఇలాంటి అంశాలపై మంత్రులు వెంటనే స్పందించాలని సీఎం ఆదేశించారు.

## గతంలో టీటీడీ చైర్మన్ గా చేసిన వ్యక్తి ఇలా మాట్లాడడమేంటి?: హోంమంత్రి అనిత



అమరావతి: రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, అటువంటి వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టే దురుద్దేశంతో సాగుతున్న దుష్ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొడతామని ఆమె హెచ్చరిం చారు. మంగళవారం నాడు ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా మత ఘర్షణలు సృష్టించి, లా అండ్ ఆర్డర్ సమస్యలు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారని హోంమంత్రి ఆరోపించారు. ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం వంటి అత్యంత పవిత్రమైన, ప్రజల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశాలపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన వ్యక్తి సైతం బాధ్యతారహితంగా, భక్తుల సెంటిమెంట్‌ను దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదన్నారు. పింక్ డైమండ్ వంటి కట్టుకథలతో గతంలోనూ దుష్ప్రచారం చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చి, మత ఘర్షణలు సృష్టించాలనే దురాలోచనతోనే ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, వీటిలో ఎంతమాత్రం నిజం లేదని టీటీడీ ఈవో శ్యామలరావు సైతం స్పష్టం చేశారని తెలిపారు.రాష్ట్రంలో కొన్నిచోట్ల ఉద్రిక్తతలు సృష్టించే ప్రయత్నాలు జరిగాయని హోంమంత్రి వెల్లడించారు. నరసన్నపేటలో దేవాలయంపై అన్యమత ప్రార్థనలు రాయడం, చర్చి వద్ద అభ్యంతరకర రాతలు రాయడం వంటి సంఘటనల వెనుక మత కల్లోలాలు సృష్టించాలనే స్పష్టమైన కుట్ర కనిపిస్తోందని అన్నారు.


## స్టాలిన్ కీలక నిర్ణయం... రాష్ట్ర స్వయంప్రతిపత్తిపై సూచనలకు కమిటీ



న్యూఢిల్లీ : వివిధ అంశాలపై కేంద్ర ప్రభుత్వం, గవర్నర్‌తో విభేదాలు నెలకొన్న నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర స్వయంప్రతిపత్తిపై సూచనలు చేసేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. స్వయంప్రతిపత్తి కోసం తీసుకోవాల్సిన చర్యలను ఆ కమిటీ సిఫార్సు చేయనుంది.పలు బిల్లుల ఆమోదంపై తమిళనాడు గవర్నర్, ప్రభుత్వానికి మధ్య విభేదాలు ఉన్నాయి. గవర్నర్ ఆమోదం లేకుండానే 10 చట్టాలను ప్రభుత్వం నోటిఫై చేసింది. ఈ బిల్లులపై సుప్రీంకోర్టులో సైతం స్టాలిన్ ప్రభుత్వానికి ఊరట లభించింది.పెండింగులో పెట్టిన 10 బిల్లులు గవర్నర్ ఆమోదం పొందినట్టే భావించాలని భారత అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో వాటికి చట్టబద్ధమైన హోదా కల్పిస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం స్వయంప్రతిపత్తిపై సూచనల కమిటీని ఏర్పాటు చేయడం గమనార్హం.

## విజయసాయిరెడ్డికి సిట్ పిలుపు !

### 18న విజయవాడ సీపీ ఆఫీసులో ..!



అమరావతి: ఏపీలో వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి మరో షాక్ తగిలింది. రాజకీయాల్ని, పదవుల్ని వదిలేసి వ్యవసాయం చేసుకుంటున్న ఆయన.. తాజాగా గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఓ కేసు విచారణకు హాజరయ్యే ందుకు వచ్చిన సమయంలో చేసిన వ్యాఖ్యల్ని ఆధారంగా చేసుకుని ఇవాళ పోలీసులు నోటీసులు పంపారు. విజయవాడ సీపీ కార్యాల య ంలో ఈ నెల 18న విచారణకు రావాలని ఆయనకు పంపిన సమన్లలో పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగినట్లు కూటమి పార్టీలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి విచారణ చేయిస్తోంది. ఈ కేసులో ఇప్పటికే వైసీపీ హయాంలో ఐటీ సలహాదారుగా పనిచేసిన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అలియాస్ రాజ్ కసిరెడ్డి కీలక పాత్రధారిగా గుర్తించారు. ఇప్పటికే ఆయన్ను విచారణకు హాజరు కావాలని పలుమార్లు నోటీసులు పంపినా రాకపోవడంతో నిన్న హైదరాబాద్ లోని ఆయన ఇంట్లో, వ్యాపార సంస్థల్లో తనిఖీలు కూడా చేసింది.గతంలో మరో కేసు విచారణకు హాజరైన వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఏపీలో జరిగిన మద్యం కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ రాజ్ కసిరెడ్డేనని, ఆయన గురించి భవిష్యత్తులో అడిగితే మరిన్ని వివరాలు అందిస్తానని ప్రకటించారు. దీంతో సిట్ ఇవాళ ఆయనకు నోటీసులు పంపింది. ఈనెల 18న విజయవాడ సీపీ ఆఫీసులో జరిగే విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది. దీంతో విజయసాయిరెడ్డి విచారణకు హాజరై చెప్పే విషయాలు ఇప్పుడు మద్యం కుంభకోణం విచారణలో కీలకంగా మారబోతున్నాయి.

## చంద్రబాబు వల్ల కానిది ఏబీవీ చేస్తారా ?

### పొలిటికల్ ఎంట్రీ వెనుక ?



అమరావతి: ఒకప్పుడు టీడీపీ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ ఛీఫ్ గా పనిచేసి ఆ తర్వాత వైసీపీకి, వైఎస్ జగన్ కు టార్గెట్ అయిన సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు తాజాగా రాజకీయ ప్రవేశం చేస్తున్నట్లు ప్రకటించారు. ఇంత హఠాత్తుగా ఆయన ఈ ప్రకటన ఎందుకు చేయాల్సి వచ్చిందనే దాని వెనుక చాలా కారణాలు ఉన్నప్పటికీ ప్రధానంగా మాత్రం ఓ కారణం కనిపిస్తోంది. ఆ కారణమే ఇప్పుడు ఆయన్ను రాజకీయంవైపు నడిపించిందన్న చర్చ సాగుతోంది.రాష్ట్రంలో గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఇంటెలిజెన్స్ ఛీఫ్ గా పనిచేసిన ఏబీ వెంకటేశ్వరరావు వైసీపీ ఎమ్మెల్యేల్ని ప్రలోభపెట్టి, బెదిరించి వారిని టీడీపీవైపు ఫిరాయించేలా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో వైసీపీకీ, జగన్ కూ ఆయనపై కోపం అలాగే ఉండిపోయింది. దీంతో టీడీపీ స్దానంలో వైసీపీ ప్రభుత్వం రాగానే ఆయన్ను టార్గెట్ చేసేందుకు పెట్టాల్సిన కేసుల్ని వెతుకుతున్నప్పుడు అప్పట్లో వైసీపీ ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టేందుకు నిఘా పరికరాలు వాడారన్న కారణంతో ఆయన్ను సస్పెండ్ చేశారు. చివరికి ఏబీ సుప్రీంకోర్టు వరకూ వెళ్లి ఎలాగోలా ఈ వ్యవహారం నుంచి బయటపడ్డారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆయనకు మంచి పదవి దక్కుతుందని భావించారు. తద్వారా ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించవచ్చని అనుకున్నారు. కానీ చంద్రబాబు ఆయనకు ఆ అవకాశం ఇవ్వలేదు. చివరికి కమ్మ సామాజిక వర్గ సమావేశంలో ఏబీ చేసిన వ్యాఖ్యల తర్వాత ఆయనకు పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ పదవి ఇచ్చారు. దీన్ని అవమానంగా భావించిన ఆయన బాధ్యతలు చేపట్టకుండా ఉండిపోయారు. ఇప్పుడు రాజకీయాల్లోకి వస్తానని ప్రకటించారు. అయితే ఈ మధ్యలో ఏ జరిగిందన్న దానిపైనే ఇప్పుడు చర్చ సాగుతోంది.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో తమను టార్గెట్ చేసిన తీరుతో టీడీపీ నాయకులు, క్యాడర్ జగన్ పేరు చెప్తేనే మండిపడుతున్నారు. కూటమి సర్కార్ రాగానే ఆయన్ను ఓ రేంజ్ లో టార్గెట్ చేస్తుందని, జైల్లో వేస్తుందని చాలా మంది భావించారు. ఇందులో ముఖ్యంగా చాలా మంది కమ్మ సామాజిక వర్గంవారే ఉన్నారు. అయితే వీరి అంచనాలు భిన్నంగా కూటమి సర్కార్ జగన్ విషయంలో ఆచిచూచి వ్యవహరిస్తోంది. గతంలో చంద్రబాబును జైలుకు పంపిన జగన్ పరిస్దితి తమకు రాకూడదని భావిస్తోంది. కానీ ఈ లాజిక్ ను వీరంతా అంగీకరించేలా లేరు. దీంతో వీరిని సంతృప్తి పర్చేందుకే ఇప్పుడు ఏబీ రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది.చంద్రబాబు సీఎంగా ఉండి చేయలేకపోతున్న పనిని ఏబీవీ ద్వారా చేయిస్తున్నారా అనే ఓ చర్చ సాగుతోంది. మరోవైపు చంద్రబాబు చేయలేని పని చేయడం ద్వారా తన సొంత సామాజిక వర్గాన్ని సంతృప్తి పర్చేందుకు ఏబీనే స్వయంగా రంగంలోకి దిగారన్న మరో ప్రచారం కూడా జరుగుతోంది. అయితే రాజకీయాల్లోకి వస్తున్నట్లు ఏబీ చెప్పినా ఇప్పట్లో ఆయన స్వయంగా పార్టీ పెట్టే పరిస్థితి లేదు. అలాగే టీడీపీలో చేరే పరిస్థితి కూడా లేదు. కాబట్టి టీడీపీ బాటలోనే వెళ్తూ జగన్ ను టార్గెట్ చేయడం ద్వారా సొంత సామాజిక వర్గ నాయకుల్ని వారి నిధులతోనే సంతృప్తి పర్చేందుకు ఏబీ ప్రయత్నిస్తారని తెలుస్తోంది.

# ఎడిటోరియల్

## పాలకులు-మావోయిస్టులు, మధ్య రాజ్యాంగం!

రెండు దేశాలు ఆయుధాలతో తలపడితే యుద్ధం. ప్రభుత్వం తన ప్రజల మీద ఆయుధాలతో తలపడితే అంతర్యుద్ధం. ఛత్తీస్‌గఢ్, దంతేవాడలో ఇప్పుడు ఒక భీకర అంతర్యుద్ధం కొనసాగుతోంది. కేంద్ర ప్రభుత్వం భారీగా సైన్యాన్ని దింపి అక్కడ మావోయిస్టుల అణచివేత కార్యక్రమాన్ని చేపట్టింది. యుద్ధానికయినా అంతర్యుద్ధానికయినా లక్ష్యం మార్కెట్టే అని తెలిసినపుడు ఈ నక్సల్స్ ఏరివేత కార్యక్రమం ఎవరికోసమో ఊహించడం ఎవరికీ పెద్ద కష్టం ఏమీ కాదు. రక్షణ వ్యవహారాలను బహిరంగపరచరు కాబట్టి, ఛత్తీస్‌గఢ్‌లో కేంద్ర ప్రభుత్వం ఎంత సైన్యాన్ని దించిందో, ఎన్నిరకాల ఆధునిక ఆయుధాలను వినియోగిస్తున్నదో ఆ వివరాలు అందుబాటులో లేవు. దాదాపు లక్షమంది పారామిలటరీ దళాలను బస్తర్‌లో దించారని ఒక అంచనా. దీని కోసం కేటాయించిన బడ్జెట్ విషయంలోనూ నమ్మశక్యంకాని అంకెలు వినిపిస్తున్నాయి. కొన్నేళ్ళుగా సాగుతున్న ఈ అంతర్యుద్ధంలో ప్రస్తుతం కేంద్ర బలగాలదే పైచేయిగా ఉందని చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. ఆ ఉత్సాహంతోనే కేంద్ర హోం మంత్రి అమిత్ షా వచ్చే చైత్ర నవరాత్రి (మార్చి 2026) నాటికి ‘నక్సల్ ముక్త్ భారత్’ను సాకారం చేస్తాం అంటున్నారు. బస్తర్‌లో పారా మిలటరీ దళాల దూకుడును చూస్తుంటే వచ్చే మార్చికన్నా ముందే వాళ్ళు ఆ లక్ష్యాన్ని సాధించనూవచ్చు. పీడన, అణచివేత కొనసాగుతున్నప్పుడు తిరుగుబాటు తప్పక వస్తుంది. ఏ సమాజానికైనా ఇది సహజ సూత్రం. కేంద్ర హోం మంత్రి ఆశిస్తున్నట్టు ‘నక్సల్ ముక్త్ భారత్’ ఏర్పడకపోయినా ఇప్పటికైతే ‘నక్సల్ ముక్త్ బస్తర్’ ఏర్పడవచ్చు. బస్తర్‌లో ఇంకో విచిత్రం జరుగుతోంది. అటు మావోయిస్టుల పైచేయి అయిన రోజైనా, ఇటు కేంద్ర సాయుధ బలగాల పైచేయి అయిన రోజైనా %-% ఇరువైపులా %-% చనిపోతున్నది ఆదివాసులే.ఇదేమీ కొత్త కాదు. వందేళ్ళ క్రితం మన్యంలో సాగిన తిరుగుబాటును అణచివేయడానికి నాటి బ్రిటీష్ మిలటరీ అధికారి థామస్ జార్జ్ రూథర్ ఫోర్డ్ ఈ విధమైన వ్యూహాన్నే రచించాడు. ఇరువైపుల ఆదివాసులే చనిపోతుండడాన్ని చూసి తట్టుకోలేకే అల్లూరి శ్రీరామరాజు పోరాటాన్ని విరమించాలనే నిర్ణయం తీసుకున్నాడు. ఆధునిక యంత్రీకరణ ప్రకృతిని ధ్వంసం చేస్తుంది. దాన్ని ఆదివాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తారు. వాళ్ల పోరాటాల్లో ‘జల్ జంగల్ జమీన్’ అనేది ప్రాణప్రదమైన నినాదం. ప్రకృతిని విధ్వంసం చేయడాన్ని ఒకప్పుడు పాపకార్యంగా భావించేవారు ఇప్పుడది ‘అభివృద్ధి’ అని పేరు మార్చుకుని గొప్ప పుణ్యకార్యంగా చెలామణి అవుతోంది. మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు, దాని ఆచరణల మీద నమ్మకం, అభిమానం లేనివాళ్లు సహితం ఇప్పుడు ఆదివాసుల గురించి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అనేక పౌర సంఘాలు శాంతిచర్చలు నిర్వహించమని ఇటు మావోయిస్టుల్ని అటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాయి. ఈ ప్రతిపాదనలకు మావోయిస్టు పార్టీ సానుకూలంగా స్పందించింది. ఇప్పుడు ప్రభుత్వం వంతు. శాంతి చర్చల విషయంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం ఊగిసలాటలో వుంది. దానికి ఒకవైపు, శాంతి చర్చలు జరిపి మావోయిస్టుల పీడ వదిలించుకోవాలనీ వుంది. మరోవైపు, ప్రస్తుతం వెనుకంజలో ఉన్న మావోయిస్టులు శాంతి చర్చల నెపంతో లభించే వెసులుబాటుతో మళ్ళీ పుంజుకుంటారనే భయాందోళనా వుంది. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరుపుతుందా లేదా? అన్నది ఒక అంశం.అయితే, దానికి రాజ్యాంగం ప్రాతిపదికగా వుంటుందా లేదా? అన్నది మరో ఆసక్తికర పార్శ్వం. ఇప్పుడు కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీకి బౌద్ధిక సరోవరం ఆరెస్సెస్. అది మొదటి నుంచీ రాజ్యాంగాన్ని స్వదేశీ విలువలు, సాంప్రదాయాలకు వ్యతిరేకమైన విదేశీ భావన అంటూంది. మరోవైపు, మావోయిస్టులు సహితం రాజ్యాంగం పెట్టుబడీదారీ ప్రయోజనాలను నెరవేర్చేందుకు పుట్టింది అని విమర్శిస్తుంటారు. చెరో వైపు నుంచీ చెరో విధంగా రాజ్యాంగాన్ని వ్యతిరేకించే శక్తులు రాజ్యాంగం ప్రాతిపదికగా శాంతి చర్చలు ఎలా సాగిస్తాయో చూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, మావోయిస్టు పార్టీ కూడా ఇప్పుడు రాజ్యాంగం మీద నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నాయి. మావోయిస్టులు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలి అని ఛత్తీస్‌గఢ్ హోంమంత్రి విజయ్‌శర్మ అంటున్నారు. ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నది అని మావోయిస్టులు ఆరోపిస్తున్నారు. శాంతి చర్చలకు సుముఖత వ్యక్తం చేస్తూ మావోయిస్టులు ఇటీవల విడుదల చేసిన ప్రకటనలో రెండుసార్లు రాజ్యాంగ విలువల ప్రస్తావన వుండడం ఒక విశేషం అనొచ్చు. ‘కాల్పుల విరమణ’ అనే గంభీరపు మాటల్ని పక్కన పెట్టి మావోయిస్టులే ఒక శాంతి కమిటీనో, ఒక రాయబారినో ప్రభుత్వం దగ్గరికి పంపించాలని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అంటున్నది. అమిత్ షా అయితే, మావోయిస్టులు ఆయుధాలను దించే పక్షంలో వాళ్ళ కోసం ఒక ఆకర్షణీయమైన ప్యాకేజీని అందజేస్తామంటున్నారు.బస్తర్‌లో విద్యా వైద్య సదుపాయాలు, రోడ్లు, కరెంటు, మంచినీటి సరఫరా వంటి మౌలిక సౌకర్యాలను కల్పించడమేగాక, ప్రతి కుటుంబానికి 60 కేజీల బియ్యం, కొంత నగదు, ఒక్కో గ్రామానికి కోటి రూపాయల మంజూరుతో పాటు ప్రముఖ మావోయిస్టుల తలల మీదున్న రివార్డుల్ని కూడా వారికే ఇస్తామంటున్నారు. ఇటీవల బస్తర్ పాండుం ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన అమిత్ షా మావోయిస్టుల్ని ‘సోదరులు’ అని సంబోధించడం విశేషం. “మీ మరణం మాకేమీ ఆనందాన్ని ఇవ్వదు. ఆయుధాలు వదిలిపెట్టి దేశ అభివృద్ధికి తోడ్పడండి” అని ఆయన పిలుపిచ్చారు. బస్తర్‌లోనికి మావోయిస్టులు ప్రవేశించిన తరువాత అక్కడ ఒకరకం సమసమాజం ఏర్పడిందనే ప్రచారం ఒకటి జరుగుతోంది. ఇదొక తప్పుడు అవగాహన. ఆదివాసీ సమూహాల్లో అనాదిగానే ఒకరకం కమ్యూనిస్టు సమాజం వుంటుంది. అంతేకాక, మాతృస్వామిక సమాజ లక్షణాలు కూడా వాళ్ళలో వుంటాయి. అక్కడికి బయటి సమాజం ప్రవేశించినపుడే కాలుష్యం మొదలవుతుంది. ఈ సందర్భంగా, ఒక సైద్ధాంతిక సందేహం కూడా ముందుకు వస్తోంది. సీపీఐ%-% మావోయిస్టులు ప్రకటిత కార్యక్రమానికీ బస్తర్‌లో వాళ్ళు సాగిస్తున్న కార్యకలాపాలకూ పొంతన వుందా? బయటి ప్రపంచానికి తెలిసినంత వరకు, వ్యవసాయ విప్లవం %-% నూతన ప్రజాస్వామిక విప్లవం %-% అంతిమంగా సామ్యవాద సమాజ నిర్మాణం అనే మూడంచెల కార్యక్రమం మావోయిస్టులకు వుంది. ఇందులో మొదటిదైన వ్యవసాయ విప్లవానికి ‘దున్నేవానిదే భూమి’ అనేది ప్రధాన నినాదం. దానికి అద్భుతంగా అనువైన ప్రాంతం గోదావరి, కృష్ణా మండలాలు. అక్కడి నాలుగు జిల్లాల్లో 95శాతం కమతాల్ని కౌలు రైతులే దున్నుతారు. డెల్టా ప్రాంతంలో వ్యవసాయిక విప్లవానికి అంతటి అనువైన అవకాశాల్ని వదులుకుని అడవులకు వెళ్లడం అంటే వాళ్ళు తమ ప్రకటిత కార్యక్రమాన్ని రద్దు చేసుకుని వుండాలి. మావోయిస్టులు విడుదల చేసిన లేఖలో ఫాసిజం ప్రస్తావన వుంది.దానికి ప్రధాన బాధితులు ఆదివాసులు, మత మైనారిటీలు అనే అర్థం వచ్చే వాక్యాలూ వున్నాయి. కార్పొరేట్ మతతత్త్వ నియంతృత్వానికి బాధితులయిన ఆదివాసులు, మత మైనారిటీలు, తదితర పీడిత సమూహాల విముక్తి కోసం ఒక కొత్త విప్లవ కార్యక్రమాన్ని రూపొందించుకున్నట్టు వాళ్లు ప్రకటించవచ్చు. వాళ్లు ఆ పనీ చేయలేదు. ఈ సైద్ధాంతిక గందరగోళం నుండి బయటపడనంత వరకు మావోయిస్టుల మీద బస్తర్ బయటవున్న సామాన్య ప్రజలకు ఒక స్పష్టత రాదు. 1970లలో నక్సలైట్ల కేసులు విచారణకు వచ్చినపుడు ఒక వాదన బలంగా వినిపించేది. ఆయుధాలతో మాత్రమే ప్రజావ్యతిరేక వ్యవస్థను నిర్మూలించగలమనేది నక్సలైట్ల ప్రధాన సిద్ధాంతం. ప్రభుత్వం కత వేరు.

## గృహాలు మంజూరైన వారికి ఉపాధి హామీ పథకం కింద పనిదినాలు కల్పించాలి: జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 15: గృహ నిర్మాణాలలో లక్ష్యాల మేరకు అధికారులు పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. గృహ నిర్మాణాలపై ఆ శాఖ ఇంజినీరింగ్ అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పేదలకు మంజూరు చేస్తున్న పక్కా గృహాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యాల సాధనలో నిర్లిప్తంగా ఉండరాదన్నారు. పక్కా గృహాల నిర్మాణాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను లబ్ధిదారులు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గృహాల నిర్మాణాలలో చీరాల డివిజన్ పురోగతి లేకపోవడంపై సంబంధిత డిఈ ని ప్రశ్నించారు. గృహాలు మంజూరైన వారికి ఉపాధి హామీ పథకం కింద పని దినాలు కల్పించాలన్నారు. పక్కా గృహాలు కావాలని తాజాగా నిర్వహించిన సర్వేలో 13 వేల మంది ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని ఆయన చెప్పారు. అర్హులైన వారందరికీ గృహాలు మంజూరయ్యేలా కుల, ఆదాయ, నివాస, పొజిషన్ ధ్రువీకరణ పత్రాలను రెవెన్యూ అధికారులు తక్షణమే మంజూరు చేయాలని ఆదేశించారు. 15,321 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులను ఎంపిక చేయగా 3,576 మందికి గృహాలను మంజూరు చేశామన్నారు. ప్రభుత్వం నుంచి అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నప్పటికీ ఎందుకు నిర్మించుకోవడంలేదని అధికా రులను నిలదీశారు. మార్టూరు మండలంలో 532 పక్కా గృహాలు నిర్మించాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు 31 గృహాలు మాత్రమే నిర్మించడం ఏమిటని ప్రశ్నించారు. పురోగతి 5.39 శాతంగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.



బాపట్ల మండలంలో 1,121 గృహాలు నిర్మించాలని లక్ష్యం కాగా, 52 పూర్తి చేయడం ఏమిటన్నారు. సాధించిన లక్ష్యం 4.40 శాతం ఉండడం ఏమిటన్నారు. లబ్ధిదారులకు బిల్లులు సమస్యలు రానివ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. గృహ నిర్మాణాలలో ప్రతివారం పురోగతి కనిపించా లన్నారు. పిఎంఏ వై గ్రామీణ్ లో చీరాల డిఈ పనితీరు సరిగా లేదన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలలో చెరుకుపల్లి, కారంచేడు, చుండూరు, ఇంకొల్లు, పర్చూరు, వేటపాలెం మండలాలలో పురోగతి లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. గడిచిన 40 రోజులుగా ఆ మండలాలలో ఒక్క మరుగుదొడ్డి నిర్మించలేకపోవటం ఏమిటని నిలదీశారు. ఇంజినీరింగ్ అధికారులు పద్ధతి మార్చుకొని పనిచేయాలని హెచ్చరించారు. పునాది దశ, లెంటల్, స్లాబ్, నిర్మాణం పూర్తి దశలో ఉంటే ప్రతి వారం రోజులకు పురోగతి కనిపించాలన్నారు. అలా లేకుంటే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. అద్దంకి, చీరాల, చినగంజాం మండలాలలో గృహ నిర్మాణ పనులు జరగకపోవడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలలో గృహ నిర్మాణాలు, ధ్రువీకరణ పత్రాల జారీ, బిల్లుల చెల్లింపులు, తదితరమైన వాటిపై ప్రతి వారం లక్ష్యాలు నిర్దేశించుకుని ఆ మేరకు పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వర్లు, డిఈలు, ఏఇలు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపాలెం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటా: ఎమ్మెల్యే ఏలూరి

రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 15: కొత్తపాలెం గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రామ సర్పంచ్ పాలపర్తి బూసిరెడ్డి కొమరగిరి చెంచయ్య తో పాటు పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే ఏలూరిని మర్యాదపూర్వం కలిశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని గ్రామంలో సమస్యలను దశలవారిగా పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి కొత్తపాలెం గ్రామ




సమగ్ర అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తాన న్నారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతగా పనిచేస్తానని వెల్లడించారు. ఎస్సీ ఎస్టీ కాలనీలో రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాను అన్నారు. గ్రామంలో విద్యుత్ లైన్ల పునరుద్ధరణ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడతా మన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేం దుకు చర్యలు తీసుకుంటానని వెల్లడించారు.

## యువతను క్రికెట్ బెట్టింగ్ లకు ప్రోత్సహిస్తే ఉపేక్షించేది లేదు: జిల్లా ఎస్పీ తుషార్ డూడి


### క్రికెట్ బెట్టింగులు మరేఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాలపడినా కఠిన చర్యలు తప్పవు

### జిల్లాలోని లాడ్జీలు, హొటల్ లు, రిసార్ట్స్, దాబాలు, రెస్టారెంట్ లపై తనిఖీలు నిర్వహించిన పోలీసులు






రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 15: యువతను క్రికెట్ బెట్టింగ్ లకు ప్రోత్సహించే వారిని ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని హొటల్ లు, లాడ్జ్ లు, రిసార్ట్స్, దాబాలు, రెస్టారెంట్ లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కొత్త వ్యక్తులు, అనుమానితులను విచారించారు. బస చేసే ప్రతి ఒక్కరి వివరాలు క్షుణ్ణంగా నమోదు చేసుకోవా లని నిర్వాహకులకు తెలిపి పలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని హొటల్ లు, లాడ్జిలు, రిసార్ట్స్, దాబాలు, రెస్టారెంట్ లను రాత్రి పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు జరుగుతున్న నేపథ్యంలో కొంతమంది స్వార్థపరులు వారి స్వలాభం కోసం యువతను బెట్టింగ్ ఊబిలోకి లాగే అవకాశం ఉందన్నారు. అటువంటి వారు ప్రధానంగా లాడ్జిలు, హొటల్లు, రిసార్ట్స్, రెస్టారెంట్లు, దాబాలను అడ్డాలుగా చేసుకొని వారి కార్యకలాపాలు నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి వారి కార్యక లాపాలను కట్టడి చెయ్యాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ తనిఖీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ లు నిర్వహించినా, ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఎవరైన బెట్టింగ్ లకు పాల్పడుతున్నట్లు సమా చారం ఉన్నయడల నిర్వాహకులు సంబంధిత పోలీసులకు వివరాలు తెలపాలన్నారు. హొటల్లు, లాడ్జిలు, రిసార్ట్స్ లలో బస చేయడానికి వచ్చే వారి యొక్క గుర్తింపు కార్డులను తనిఖీ చేసి వారి వివరాలను రికార్డులలో నమోదు చేసుకోవాలన్నారు. క్రికెట్ బెట్టింగ్ లు ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారం ఉన్న యెడల సంబంధిత పోలీసులకు (లేదా) డయల్ 100/112 నెంబర్ లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.





## బాల్య వివాహాల వలన తల్లికి, పుట్టే బిడ్డలకు ...

# ఆరోగ్య పరమైన ఇబ్బందులు ఏర్పడతాయిజిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 15: బాల్య వివాహాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. మంగళవారం, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాల వలన తల్లికి, పుట్టే బిడ్డలకు ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఏర్పడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాలను నిషేధించాలని, పూర్తిగా అరికట్టాలని అన్నారు. సరైన వయసు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలన్నారు. సరియైన వయసు రాకమునుపే వివాహాలు చేసినచో తల్లికి ప్రసవ సమయంలో ఇబ్బందులు, తల్లికి గాని, బిడ్డకు గాని ఆరోగ్యపరమైన,ప్రాణాంతకమైన సమస్యలు వస్తాయని అన్నారు. అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాల వయస్సు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలన్నారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఎవరు కూడా బాల్య వివాహాలను ప్రోత్సహించకూడదని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలను గమనించిన యెడల జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలన్నారు. జిల్లా యంత్రాంగం సరియైన చర్యలు తీసుకుని వాటిని ఆపడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. పాఠశాలలో పిల్లలు డ్రాప్ ఔట్స్ లను గమనించి, చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. పాఠశాలలో, కళాశాలలోనూ విద్యార్థులకు బాల్య వివాహాల పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని అన్నారు. బాల్య వివాహలు చట్టరీత్య నేరం అని ఆయన అన్నారు. బాల్య వివాహాలు చేసుకున్న వారు, చేసినవారు చట్టరీత్యా శిక్షార్హులని, వారిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి, చర్యలు తీసుకోబడతాయని తద్వారా ఇతరులకు ఈ విషయంపై అవగాహన ఏర్పడుతుందని ఆయన అన్నారు. బాల్య వివాహాలపై పూజారులకు, ఇమామ్లకు, పాస్టర్ల కు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. బాల్య వివాహాల వలన మహిళలు అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటారని, వారు మానసిక స్థైర్యం కోల్పోతారని, వారికి కుటుంబ నిర్వహణపై అవగాహన ఉండదని వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని చట్టాలను రూపొందిం చడం జరిగిందన్నారు. బాల్యవివాహాల నియంత్రణకు గ్రామాల పరిధిలో గ్రామ కమిటీలు, మండల పరిధిలో మండల కమిటీలు, జిల్లా పరిధిలో జిల్లా కమిటీలను ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. గ్రామ కమిటీల్లో సచివాలయ మహిళా పోలీస్ కన్వీనర్ గా వ్యవహరిస్తారని అన్నారు. గ్రామ కమిటీలో ఉన్న సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని ఎంపీడీవోలను ఆయన ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగిన యెడల దానికి పూర్తి బాధ్యత కమిటీ వహించాలని ఆయన అన్నారు. ఈ విషయమై మహిళా పోలీసులపై పూర్తి బాధ్యత ఉంటుందని ఆయన అన్నారు. బాల్య వివాహలను అరికట్టుటకు కమిటీ సభ్యులు అందరూ కలిసి ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని పనిచేయాలని ఆయన అధికారులకు సూచించారు. మండల స్థాయి కమిటీ సభ్యులు పూజారులను, ఇమామ్లను, పాస్టర్లను, కళ్యాణ మండప యజమానులను, షామ్యాన షాపు యజమానులను, మండప అలంకరణలకు సంబంధించిన వారితో ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని వివాహము జరిగే వధూవరుల యొక్క వయసు ధ్రువీకరణ పత్రాలను పరిశీలించాలని, వివాహమునకు సరిపడా వయసు కలిగి ఉన్న ఎడల మాత్రమే వివాహాలు చేయుటకు అనుమతించాలని వీటిపై అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు.



మున్సిపాలిటీలు, మండల పరిషత్ బడ్జెట్లో 15% నిధులను అంగన్ వాడి సెంటర్లకు కేటాయించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆ నిధుల ద్వారా అంగన్ వాడి సెంటర్లకు కావాల్సిన మౌలిక సదుపాయాల కొరకు ఉపయోగిస్తారని అన్నారు. అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎడల పాఠశాలలో గల ఆట స్థలమును, మరుగుదొడ్లను వాడుకునే అవకాశం కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. అంగన్వాడి లో ఐదు సంవత్సరాల వయస్సు నిండిన పిల్లలను తప్పనిసరిగా ఒకటో తరగతి నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను సూచించారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలోని మౌలిక వసతులు, ప్రభుత్వం అందించే పథకాల గురించి అవగాహన కల్పించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈనెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు అంగన్ వాడిలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోని వాతావరణం సరిపడే విధంగా, పాఠశాలల్లోనే చదువుకునే విధంగా పిల్లలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఈ విషయమై మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు విద్యాశాఖ సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఒక తరగతి నుండి మరొక తరగతికి ప్రమోట్ అయ్యే పిల్లలను తప్పనిసరిగా అదే పాఠశాలలో చదివే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివి ప్రతి ఒక్కరికి అప్పార్ ఐడి కార్డులను అందజేయాలని ఆయన అధికారులు సూచించారు. పాఠశాలలో పదో తరగతి చదివి పాసై ఇంటర్మీడియట్ కు వెళ్లే విద్యార్థులు తప్పనిసరిగా ప్రభుత్వ కళాశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, సర్వ శిక్ష అభియాన్ అధికారి నాగిరెడ్డి, బాపట్ల మున్సిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి, వీక్షణ సమావేశం ద్వారా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, అన్ని మండల ఎంపీడీవోలు, ఎంఈవోలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భవిష్యత్తు నీటి అవసరాలను తీర్చేందుకు బాధ్యతగా పనిచేస్తున్నాం : ఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు రాయల్ జర్నలిజం.ప్రజల భవిష్యత్ నీటి అవసరాలను తీర్చేందుకు బాధ్యతాయుతంగా పనిచేస్తున్నామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు. ఈ వేసవిలో ఏలూరు నియోజకవర్గంలో ఎక్కడా నీటిఎద్దడి తలెత్తకుండా సమర్థవంతమైన చర్యలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రజల కనీస అవసరాలను తీర్చేందుకు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి నిరంతరాయంగా, సమర్థవంతంగా శ్రమిస్తున్నారు. ఇదేక్రమంలో ఏపి అసెంబ్లీలోనూ ఆయా సమస్యల వాణిని గట్టిగా వినిపించి, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారు. త్రాగునీటి సమస్యను సైతం అసెంబ్లీలో ప్రస్తావించిన ఆయన, ఆ సమస్య పరిష్కారానికి కూడా చర్యలు చేపట్టారు. తాజాగా మంగళవారం ఏలూరు మల్కాపురంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే బడేటి చంటి, అక్కడ కృష్ణ కెనాల్ నుండి మోటార్ల ద్వారా ట్యాంకును నింపే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రస్తుతం 17 మోటార్లతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నింపే ప్రయత్నం జరుగుతోందన్నారు. కాలువను మరోవారం రోజులపాటూ అదనంగా వదలాలని సంబంధిత మంత్రిని కోరానన్న ఎమ్మెల్యే చంటి, ఆ దిశగా సఫలికృతమవ్వడం సంతోషాన్నిచ్చిందన్నారు. దీంతో యుద్ధప్రాతిపదికన 17 మోటార్ల సాయంతో కాలువ నుండి నీటిని తోడే ప్రయత్నంలో భాగంగా రాత్రింబవళ్ళు చేసిన కృషిఫలితంగా ట్యాంకులో ప్రస్తుత నీటిమట్టం 11 మీటర్లకు చేరుకుందన్నారు. ఆ స్థాయి 14 మీటర్లకు చేరుకుంటే భవిష్యత్తులో నీటి కష్టాలు తప్పుతాయని, ప్రజలు కూడా నీటిని వృథాచేయకుండా బాధ్యతాయుతంగా మెలగాలని ఎమ్మెల్యే చంటి సూచించారు. ఆయన వెంట ఇరిగేషన్ ఎస్ఈ నాగార్జునరావు, కార్పొరేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్, ఎంఈ సురేంద్రబాబు, ఏఈలు సాంబశివరావు, సుబ్రహ్మణ్యం, కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేటర్ సబన శ్రీనివాస్, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి పాల్గొన్నారు.

# కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం మతతత్వ, కార్పోరేట్ అనుకూల పాలన వీడి రాజ్యాంగ బద్ధ పాలన సాగించాలి

## సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్




ఉండి, (రాయల్ జర్నలిజం)ఏప్రిల్ 15 : కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మతతత్వ,కార్పోరేట్ అనుకూల పాలన విడనాడి లౌకిక ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే విధంగా రాజ్యాంగ బద్ధంగా పాలన నిర్వహించాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ మతతత్వ, కార్పోరేట్ అనుకూల పాలన నిరసిస్తూ మంగళవారం ఉండి సెంటర్లో సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి భీమారావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మైనారిటీల వ్యతిరేక పాలనలో భాగమే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పార్లమెంట్ ఆమోదమన్నారు. మతాలకు సంభందించిన ధార్మిక సంస్థలు ఆయా మతాల వారితోనే నిర్వహించవలసి వుందన్నారు. సీఈఓ తో సహా మరో ఇద్దరు హిందువులు సభ్యులుగా వుండే విధంగా వక్ఫ్ బోర్డు సవరణ




చేయడం దేనికి సంకేతమన్నారు. భవిష్యత్తులో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో ఇద్దరు ముస్లిం లను సభ్యులుగా చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారిని ముస్లిం ను నియమిస్తారా అంటూ భీమారావు ప్రశ్నించారు. దేశానికి చౌకీదారు( కాపలాదారు)గా వుంటానని చెప్పి గద్దెనెక్కిన మోడీ దేశ సంపద,ప్రజల సంపదగా వున్న లక్షల కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీలకు కారుచౌకగా అప్పచెప్పేస్తున్నారన్నారు. రైతుల సంక్షేమానికి, ఆత్మహత్యల నివారణకు స్వామి నాధన్ కమీషన్ సిఫారసులు అమలు చేస్తామని చెప్పి ఆ కమీషన్ సిఫారసులను ప్రక్కన పెట్టి రైతులకు వ్యతిరేకంగా కార్పోరేట్ లకు అనుకూలంగా మూడు వ్యవసాయ(నల్ల)చట్టాలు తెచ్చారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు రద్దుచేసి కార్పోరేట్ లకు అనుకూలంగా కార్మికులను కట్టు బానిసలను చేస్తూ 4 లేబర్ కోడ్ లు తెచ్చారన్నారు. అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లో ధరలు తగ్గిస్తామని, ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు అంటూ విదేశీ బ్యాంకుల్లో మూలుగుతున్న సుమారు 80 లక్షల కోట్ల రూపాయల నల్లధనం వెనక్కి తెచ్చి ఒక్కొక్కరి బ్యాంకు ఖాతాలో 15 లక్షల రూపాయలు జమ చేస్తామంటూ ఇలా అనేక వాగ్ధానాలు గుప్పించి ఏ ఒక్కటీ అమలు చేయకుండా ప్రజలను వంచనకు గురిచేసి రైతాంగ, కార్మిక, యువజన,ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు.మోడీ ప్రజా వంచన పాలన నిరసిస్తూ సీపీఐ నిరంతరం ఉద్యమిస్తుందని ఈ పోరాటానికి ప్రజానీకం మద్ధతుగా నిలవాలని మోడీ పాలనకు చరమ గీతం పాడాలని భీమారావు పిలుపునిచ్చారు.సీపీఐ ఉండి మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు, జిల్లా సమితి సభ్యులు ఎం. లక్ష్మీపతి, సనపల శ్రీనివాస్,సూరిబాబు, కోన గొల్లయ్య, మండల నాయకులు తమరాని శ్రీనివాస్ తదితరులు ధర్నాకు నాయకత్వం వహించారు.

# కళాకారులను కుటమి ప్రభుత్వం ఆదుకోవాలి



ఉండి . రాయల్ జర్నలిజం ఏప్రిల్ 15 : నేడు ప్రపంచ కళా దినోత్సవం పురస్కరించుకొని మాస్టర్ శిల్పి.జామి వెంకట రావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చిత్రకళ మీద ఉన్న మొక్కువతో చిన్నతనంలో తన సహొదరుడు అంజిబాబు వద్ద బాల్యంలోనే డ్రాయింగ్ వేయడం నేర్చుకున్నానని అనంతరం విశాఖపట్నంలో ఆంధ్ర యూనివర్సిటీలో లలిత కళ విభాగంలో డిగ్రీ పూర్తి చేశానని హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలో లలిత కళా విభాగంలో పీజీ పూర్తి చేశానని మన ఆలోచనలకు రూపం ఇవ్వడమే కళ అని డ్రాయింగ్స్ వేయడం శిల్పాలు చెక్కడం అంటే చాలా ఇష్టమని అందుకే డిగ్రీ పీజీ లలిత కళ విభాగంలో పూర్తి చేసి దేశంలో నలుమూలల చిత్రకళ పోటీల్లో పాల్గొన్నానని తనలాంటివారు చాలామంది మాస్టర్ డిగ్రీలు చేసి ప్రభుత్వం ప్రోత్సాహం లేక దీనస్థితిలో ఉన్నారని నేటి తరంలో ప్రతి ఒక్కరు కూడా తమ పిల్లలను ఒక డాక్టర్ గాను ఇంజనీర్ గాను చూడాలని ఆశ పడుతున్నారు కానీ ఒక కళాకారులుగా చూడాలనుకోవడం లేదని కళాకారులకు ప్రోత్సాహం లేదని రానున్న తరాలలో కళాకారులకే మనుగడ లేక మన చరిత్ర శిల్పాలను కళలను మనుగుడు పడే ప్రమాదం ఉంటుందని కళలను బ్రతికించాలంటే కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న వందలాది డ్రాయింగ్ టీచర్స్ పోస్టులను భర్తీ చేయాలని తద్వారా అనేకమంది పిల్లలను కళాకారులుగ తీర్చిదిద్దే అవకాశం ఉంటుందని ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా తెలిపారు

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# మహిళలకు మరో శుభవార్త..

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు రైస్‌మిల్లుల ఏర్పాటు, నిర్వహణ బాధ్యతలను అప్పగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా అనువైన ప్రాంతాల్లో రైస్‌మిల్లులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టింది. జిల్లా కలెక్టర్లకు ఈ బాధ్యత అప్పగించగా.. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో స్థల పరిశీలన జరుగుతోంది. రూ. 2 కోట్ల నుండి రూ. 8 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించనున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. ఇప్పటికే వివిధ పరిశ్రమలు స్థాపించడానికి ప్రోత్సాహం అందిస్తున్న ప్రభుత్వం.. ఇప్పుడు మహిళా సంఘాలకు రైస్‌మిల్లుల ఏర్పాటు , నిర్వహణ బాధ్యతలను అప్పగించడానికి సన్నాహాలు చేస్తోంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అనువైన ప్రాంతాలను గుర్తించి రైస్‌మిల్లులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటోంది.ఈ కార్యక్రమం కోసం బ్యాంకుల నుండి రుణాలు పొందుతూ ఆర్థికంగా ఎదుగుతున్న మహిళా స్వయం సహాయక సంఘాలను ఎంపిక చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. వారి రుణ చెల్లింపుల వివరాలు, వార్షిక ఆదాయాన్ని పరిగణలోకి తీసుకుని ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. రైస్‌మిల్లుల ఏర్పాటుకు స్థలాల ఎంపిక , మహిళా సంఘాల గుర్తింపు బాధ్యతలను జిల్లా కలెక్టర్లకు అప్పగించారు. ప్రస్తుతం రంగారెడ్డి , మేడ్చల్ జిల్లాల్లో రైస్‌మిల్లుల కోసం ప్రభుత్వ స్థలాలను పరిశీలించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు చేసి ఐకేపీ కేంద్రాలకు విక్రయిస్తున్న మహిళా సంఘాలు , సబర్బన్ ప్రాంతాల్లో ఇప్పటికే విజయవంతంగా పరిశ్రమలు నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాల వివరాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.రైస్‌మిల్లుల ఏర్పాటు కోసం రెవెన్యూ , పౌరసరఫరాల శాఖ అధికారులు సమన్వయంతో ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తున్నారు. మండల కేంద్రాలు, మున్సిపాలిటీలు , జీహెచ్ఎంసీ పరిధిలోని అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను సేకరిస్తున్నారు. ప్రతి రైస్‌మిల్లుకు కనీసం ఐదెకరాల స్థలం ఉండాలని ప్రాథమికంగా నిర్ణయించారు. అంతేకాకుండా.. ఆ స్థలంలోనే ధాన్యాన్ని నిల్వ చేయడానికి అవసరమైన గోదాములను కూడా నిర్మించనున్నారు.స్థలాలను పరిశీలించే సమయంలోనే మార్కెటింగ్ అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోనున్నారు. మిల్లింగ్ పూర్తయిన తర్వాత ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు వ్యాపారులు సులువుగా చేరుకునేలా రవాణా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వెలుపలే ఈ రైస్‌మిల్లులను ఏర్పాటు చేయాలనే నిబంధన ఉండటంతో.. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని ఓఆర్ఆర్‌కు సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలాలకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నడవనున్న ఈ రైస్‌మిల్లుల ఏర్పాటుకు భారీగా నిధులు అవసరమవుతాయి. ధాన్యాన్ని మిల్లింగ్ చేయడానికి కనీసం 2 కోట్ల రూపాయల నుండి గరిష్టంగా 8 కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మిల్లింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని ప్రభుత్వం యోచిస్తోంది.ఈ మేరకు ఎంత రాయితీ ఇవ్వాలి , బ్యాంకుల నుండి ఎంత వరకు రుణం మంజూరు చేయించాలి అనే అంశాలపై ప్రస్తుతం అధికారులు ఒక సమగ్ర నివేదికను రూపొందిస్తున్నారు. ఇప్పటికే నల్గొండ, రంగారెడ్డి , నిజామాబాద్ జిల్లాల్లో విజయవంతంగా నడుస్తున్న ప్రైవేట్ రైస్‌మిల్లులలోని సాంకేతిక పరిజ్ఞానాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులు పరిశీలించారు. రైస్‌మిల్లులు , గోదాముల నిర్మాణాలను ఏకకాలంలో ప్రారంభించి.. సాధ్యమైనంత త్వరగా మిల్లులను మహిళా సంఘాలకు అప్పగించేందుకు ఒక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని రెవెన్యూ శాఖ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమం మహిళా సంఘాలకు ఆర్థికంగా చేయూతనివ్వడమే కాకుండా.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను కూడా బలోపేతం చేస్తుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# విమానంలో.. వృద్ధుడి ప్రాణాలు కాపాడిన మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు..



హైదరాబాద్: ఢిల్లీ నుండి హైదరాబాద్ వస్తున్న విమానంలో తీవ్ర అస్వస్థతకు గురైన 74 ఏళ్ల వృద్ధుడికి డాక్టర్ ప్రీతి రెడ్డి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడారు. ఆమె సకాలంలో స్పందించడం , వైద్య నైపుణ్యం కావడంతో వృద్ధుడిని కాపాడింది. తోటి ప్రయాణికులు, విమాన సిబ్బంది ఆమెను అభినందించారు. హైదరాబాద్‌లో విమానం ల్యాండ్ అయిన మరుక్షణం విమాన సిబ్బంది అతడిని ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందిస్తున్నారు. ఆమె తెలంగాణ బీఆర్ఎస్ మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు కావడం విశేషం.ఢిల్లీ నుండి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానంలో మానవత్వం వెల్లివిరిసింది. శనివారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విమానంలో ప్రయాణిస్తున్న 74 ఏళ్ల వృద్ధుడు ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. మూర్ఛలోకి జారుకుని, నోటి నుండి నురగ రావడంతో తోటి ప్రయాణికులు ఆందోళన చెందారు. సరిగ్గా అదే సమయంలో.. అదే విమానంలో ప్రయాణిస్తున్న నగరానికి చెందిన ప్రముఖ వైద్యురాలు, మల్లారెడ్డి కోడలు డాక్టర్ ప్రీతి రెడ్డి వెంటనే స్పందించారు.ప్రమాదాన్ని గుర్తించిన డాక్టర్ ప్రీతి రెడ్డి తక్షణమే వృద్ధుడి వద్దకు చేరుకున్నారు. ఆయనను పరీక్షించి పల్స్ బలహీనంగా ఉండటంతో పాటు రక్తపోటు కూడా బాగా తగ్గిపోయిందని నిర్ధారించారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా.. ఆమె వెంటనే కార్డియోపల్మనరీ రిససిటేషన్ (సీపీఆర్) చేయడం ప్రారంభించారు. డాక్టర్ ప్రీతి రెడ్డి వెంటనే స్పందించడం.. ఆమె వృత్తి కూడా వైద్యం కావడంతో కొద్ది నిమిషాల్లోనే వృద్ధుడు స్పృహలోకి వచ్చాడు. ప్రాథమికంగా ప్రమాదం తప్పడంతో తోటి ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.విమానం హైదరాబాద్ విమానాశ్రయంలో ల్యాండ్ అయిన వెంటనే.. ఎయిర్‌పోర్ట్ సిబ్బంది వృద్ధుడిని అంబులెన్స్‌లో సమీపంలోని ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించారు. ఒకరి ప్రాణాలను కాపాడిన డాక్టర్ ప్రీతి రెడ్డి మానవత్వాన్ని , వృత్తిపరమైన నిబద్ధతను తోటి ప్రయాణికులు.. విమాన సిబ్బంది ప్రశంసించారు. అత్యవసర పరిస్థితుల్లో ఆమె చూపిన చొరవ.. సమయస్ఫూర్తి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచాయి.ప్రీతి రెడ్డి మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు కావడం విశేషం. విమానంలో ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన ఆమె చర్యకు సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ ఘటన వైద్య వృత్తి గొప్పతనాన్ని మరోసారి చాటి చెప్పింది. ఇటీవల ఆమెకు మల్లారెడ్డి విద్యా సంస్థల ద్వారా వైద్య విద్యా రంగంలో చేసిన సేవలకు ఛాంపియన్స్ ఆఫ్ చేంజ్ 2024 అవార్డుతో సత్కరించబడ్డారు. ప్రీతి రెడ్డి మల్లారెడ్డి హెల్త్ సిటీ వైస్ ఛైర్మన్‌గా వైద్య విద్యారంగంలో అందరికీ మంచి ఆరోగ్యం అందించడంలో తనదైన ముద్రను వేసుకుంటున్నారు.

# ప్రభుత్వ బ్యాంక్ శుభవార్త.. హోం లోన్ వడ్డీ రేట్లు భారీగా తగ్గింపు.. మరీ ఇంత తక్కువకా?



అమరావతి : బ్యాంక్ ఆఫ్ ఇండియా తన గృహ రుణ వడ్డీ రేట్లను 8.10 శాతం నుంచి 7.90 శాతానికి తగ్గించింది. ఈ తగ్గింపు కొత్త, పాత రుణగ్రహీతలకు వర్తిస్తుంది. ఇది ఏప్రిల్ 15 నుంచి అమల్లోకి వస్తుంది. ఆర్‌బీఐ రెపో రేటును తగ్గించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. గృహ రుణాలతో పాటు ఇతర రిటైల్ రుణాలపై కూడా వడ్డీ రేట్లు తగ్గాయి.ఇళ్ల కొనుగోలు దారులకు, ఇప్పటికే గృహ రుణాలు తీసుకున్న వారికి బ్యాంక్ ఆఫ్ ఇండియా తీపి కబురు అందించింది. బ్యాంకు తన గృహ రుణ వడ్డీ రేట్లను భారీగా తగ్గించింది. తాజా మార్పుతో, రుణగ్రహీతల క్రెడిట్ స్కోర్‌ను బట్టి గృహ రుణ వడ్డీ రేటు సంవత్సరానికి 8.10 శాతం నుంచి 7.90 శాతానికి తగ్గింది. ఈ తగ్గింపు ఏప్రిల్ 15, 2025 నుంచి అంటే నేటి నుంచే అమల్లోకి వస్తుంది. ఈ చర్య గృహ రుణాల్ని మరింత అందుబాటులోకి తెచ్చేందుకు, వినియోగదారుల ఆర్థిక లక్ష్యాల్ని చేరుకోవడానికి సహాయపడుతుందని బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. ఇదే సమయంలో ఈ దిగ్గజ బ్యాంకు.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గించింది. ఇంకా అధిక వడ్డీ అందించే 400 రోజుల స్పెషల్ డిపాజిట్ స్కీమ్‌ను నిలిపివేసింది.గృహ రుణాలతో పాటు, బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఇతర రిటైల్ రుణ ఉత్పత్తులైన వాహన రుణం, వ్యక్తిగత రుణం, ఆస్తిపై రుణం, విద్యా రుణం, స్టార్ లివర్స్ తనఖా రుణం వడ్డీ రేట్లను కూడా తగ్గించింది. ఏప్రిల్ 9న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6 శాతానికి చేర్చిన వెంటనే ఈ ప్రకటన వెలువడింది. ఫిబ్రవరిలో, ఇప్పుడు ఏప్రిల్‌లో ఇలా వరుసగా రెండోసారి ఆర్బీఐ కీలక రెపో రేట్లను తగ్గించింది.ఆర్‌బీఐ రెపో రేటును తగ్గించిన నేపథ్యంలోనే బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ నిర్ణయం తీసుకుంది. రెపో రేటు తగ్గితే బ్యాంకులు.. ఆర్‌బీఐ నుంచి తక్కువ వడ్డీకి రుణాలు పొందగలవు. తద్వారా అవి తమ రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంటుంది.బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన ప్రకటన ప్రకారం, వాహన రుణం, వ్యక్తిగత రుణం, ఆస్తిపై రుణం, విద్యా రుణం వంటి అన్ని విభాగాల రుణాలపై వడ్డీ రేట్లు తగ్గాయి. ఈ కొత్త వడ్డీ రేట్లు కొత్తగా రుణం తీసుకునే వారితో పాటు ఇప్పటికే రుణం తీసుకున్న వారికి కూడా వర్తిస్తాయి.ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటుతో (రెపో రేటు) లింక్ అయిన రుణాలు.. సాధారణంగా వడ్డీ రేటు తగ్గింపును చూస్తాయి. స్థిర వడ్డీ రేట్లు కలిగిన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గవు. రేటు తగ్గింపు పూర్తి ప్రయోజనాన్ని వినియోగదారు లకు బదిలీ చేయడం బ్యాంకులకు తప్పనిసరా అంటే కచ్చితంగా చెప్పలేం. ఇక్కడ బ్యాంకుల్ని బట్టి ఆధారపడి ఉంటుంది. గత రెండు ద్రవ్య విధాన కమిటీ (%వీూజ%) సమావేశాలలో ఆర్‌బీఐ మొత్తం 50 బేసిస్ పాయింట్ల రెపో రేటును తగ్గించిన ప్పటికీ, ఈ తగ్గింపులో ఎంత శాతం వినియోగదారులకు బదిలీ చేయాలనేది బ్యాంకులు నిర్ణయిస్తాయి. ఈ తగ్గింపును వినియోగదారులకు ఏ మేరకు బదిలీ చేయాలనే దానిపై బ్యాంకులు స్వతంత్రంగా నిర్ణయం తీసుకోవచ్చు.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు సీప్లేన్‌లు, డీపీఆర్ రెడీ!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సీప్లేన్ సేవలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. విజయవాడ నుండి శ్రీశైలం, హైదరాబాద్‌కు సీప్లేన్లను నడపాలని యోచిస్తోంది. దీని కోసం కృష్ణానది వద్ద ఏరోడ్రోమ్, శ్రీశైలం డ్యామ్, హుస్సేన్‌సాగర్ వద్ద సీప్లేన్ బేస్‌లను ఏర్పాటు చేయనున్నారు. విజయవాడ నుండి శ్రీశైలం కేవలం 50 నిమిషాల్లో, హైదరాబాద్‌కు గంటలో చేరుకోవచ్చు. టికెట్ ధర ఇంకా నిర్ణయించాల్సి ఉంది. తెలంగాణ ప్రభుత్వం నుండి అనుమతి రావాల్సి ఉంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పర్యాటకరంగంలో వినూత్నమైన మార్పులు తీసుకొస్తోంది.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గతేడాది సీప్లేన్‌లను తీసుకొచ్చింది. విజయవాడ నుంచి శ్రీశైలంకు సీప్లేన్ సేవల్ని గతేడాది నవంబర్ 9న ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించి ఐదు నెలలవుతున్నా సరే ఇంకా సీప్లైన్ సర్వీసులు అందుబాటులోకి రాలేదు. అయితే ఏపీ ప్రభుత్వం సీప్లేన్‌లను నడిపేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. విజయవాడలోని కృష్ణానది తీరం నుంచి శ్రీశైలంతో పాటుగా హైదరాబాద్‌కు కూడా సీప్లేన్ నడపాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. విజయవాడలో పున్నమిఘాట్ నుంచి సీప్లేన్ రాకపోకలకు అవసరమైన ఏరోడ్రోమ్‌ను ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. అటు శ్రీశైలం డ్యామ్, హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ దగ్గర ఈ సీప్లేన్ రాకపోకలకు అవసరమైన సీప్లేన్ బేస్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సీప్లేన్ నిర్వహణకు అవసరమైన డీపీఆర్‌ను సిద్ధం చేసినట్లు సమాచారం.. విజయవాడలో పున్నమిఘాట్ దగ్గర త్వరలోనే వద్ద ఏరోడ్రోమ్ ఏర్పాటు చేయనున్నారు.సీప్లేన్ సేవల్ని ఐదు నెలల క్రితం ప్రారంభమైనా.. అసలు ఈ నీటి విమానం టిక్కెట్ ధర ఎంత పెట్టాలి?.. సీప్లేన్ బేస్ నిర్మాణంపై స్పష్టత లేకుండా పోయిందంటున్నారు.. అందుకే ప్రాజెక్ట్ ఆలస్యమైందంటు న్నారు. ఇప్పటికే సీప్లేన్‌ను నడిపే డీహవిలాండ్(డీహెచ్) ఎయిర్‌క్రాఫ్ట్ ఆఫ్ కెనడా లిమిటెడ్ సంస్థ, పర్యాటకశాఖ అధికారులు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ మేరకు ఏరోడ్రోమ్‌ను ఎక్కడ ఏర్పాటు చేయాలనేది నిర్ణయించేందుకు కృష్ణానదీ తీర ప్రాంతాన్ని పరిశీలించారు. అయితే డీపీఆర్ సిద్ధంకాగా.. ఏరోడ్రోమ్ నిర్మాణం త్వరగా పూర్తి చేసి శ్రీశైలం, హైదరాబాద్‌కు రోజువారీ సేవలను ప్రారంభించాలని భావిస్తున్నారట.

విజయవాడ-శ్రీశైలం.. సీప్లేన్‌లో సీఎం చంద్రబాబు ప్రయాణం

విజయవాడ నుంచి శ్రీశైలంకు కనీసం ఐదారు గంటల సమయం పడుతుంది. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు ఐదారు గంటల సమయం పడుతుంది. అదే ఈ సీప్లేన్ అందుబాటులోకి వస్తే.. కేవలం 50 నిమిషాల్లోనే శ్రీశైలం వెళ్లొచ్చంటున్నారు.. హైదరాబాద్‌కు కూడా గంటలో వెళ్లొచ్చంటున్నారు. విజయవాడ నుంచి ప్లాన్ చేస్తున్న సీప్లేన్‌లో ఒకేసారి 14 మంది ప్రయాణించేందుకు సీటింగ్ ఉంటుందని చెబుతున్నారు అధికారులు.. అయితే టిక్కెట్ ధర విషయంలో ఇంకా ఒక నిర్ణయానికి రాలేదంటున్నారు. అలాగే హైదరాబాద్ హుస్సేన్‌సాగర్‌లో సీప్లేన్ రాకపోకలకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఈ అంశాలపై త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉందంటున్నారు.

# ఆ జిల్లాలో ఆర్ఆర్ఆర్ మరింత విస్తరణ .. మరో 4500 ఎకరాలు.. ఆ భూమి ధరలను అందుకోగలమా..?



హైదరాబాద్: తెలంగాణలో ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డును ఆరు వరుసల వెడల్పుతో నిర్మించాలని కేంద్రం యోచిస్తోంది. భూసేకరణపై దీని ప్రభావంపై అధికారులు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే 90 శాతం భూసేకరణ పూర్తయినట్లు సమాచారం. ఈ రహదారి ఉత్తర , దక్షిణ భాగాల్లో విస్తరించి ఉమ్మడి మెదక్ జిల్లాకు భారీగా ప్రయోజనం చేకూర్చనుంది. అయితే.. భూములు కోల్పోయిన నిర్వాసితులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులు ఇక్కడ కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్నారు. ఇప్పుడు రీజినల్ రింగురోడ్డు నిర్మాణం కోసం మరోసారి భూ సేకరణ చేస్తుండటంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భవిష్యత్తులో పెరుగుతున్న రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు (%===%)ను ఆరు వరుసల వెడల్పుతో నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు డిజైన్‌లపై అధికారులు ప్రస్తుతం దృష్టి సారించారు. భూసేకరణ ప్రక్రియపై ఈ మార్పు ఏ మేరకు ప్రభావం చూపుతుంది.. అదనంగా ఎంత భూమిని సేకరించాల్సి వస్తుంది లేదా ఇప్పటికే గుర్తించిన భూమి సరిపోతుందా అనే విషయాలపై సమగ్ర పరిశీలన జరుపుతున్నారు. సంబంధిత డిజైన్లను రూపొందించాలని ఉన్నతాధికారుల నుండి మౌఖిక ఆదేశాలు అందినట్లు సమాచారం.ఒక ముఖ్య అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. రాబోయే 25 సంవత్సరాల్లో వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ రహదారిని నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రహదారి ఉత్తర భాగంలోని ఉమ్మడి మెదక్ జిల్లాకు గణనీయమైన ప్రయోజనం చేకూరుస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా లభించడంతో ఈ ప్రాంత ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ప్రతిపాదిత రహదారి ఉత్తర భాగంలో చౌటుప్పల్ నుండి భువనగిరి, జగదేవ్‌పూర్, గజ్వేల్, తూప్రాన్, నర్సాపూర్ మీదుగా సంగారెడ్డి వరకు 158 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటుంది.దక్షిణ భాగంలో చౌటుప్పల్ నుండి అమనగల్లు, షాద్‌నగర్ మీదుగా సంగారెడ్డి వరకు 181 కిలోమీటర్ల మేర నిర్మాణం చేపట్టనున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో సుమారు 110 కిలోమీటర్ల మేర ఈ రహదారి ఉండనుంది. ఇది జగదేవ్‌పూర్, గజ్వేల్, తూప్రాన్, నర్సాపూర్ మీదుగా సంగారెడ్డి వయా కంది వరకు విస్తరించబడుతుంది. భువనగిరి, గజ్వేల్, తూప్రాన్, సంగారెడ్డి వద్ద ఈ రీజినల్ రింగ్ రోడ్డు జాతీయ , రాష్ట్ర రహదారులతో అనుసంధానం చేయబడుతుంది. దీనివల్ల ఈ పట్టణాలు వాణిజ్య కేంద్రాలుగా అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అంతేకాకుండా.. ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా ఊపందుకుంటు ందని అంచనా వేస్తున్నారు.ఆర్ఆర్ఆర్ నిర్మాణం కోసం ఇప్పటికే గజ్వేల్ శివారులోని ఆర్అండ్ఆర్ కాలనీ మధ్యలో నుండి రహదారి కోసం స్థలాన్ని కేటాయించారు. అయితే.. ఇప్పుడు ఆరు వరుసల రహదారి నిర్మాణం చేపట్టాలని యోచిస్తున్న నేపథ్యంలో.. ఈ కాలనీపై ప్రభావం పడుతుందా అనే సందేహాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా.. అర్బన్ పార్కు మధ్యలో నుండి కూడా రహదారి నిర్మాణానికి భూమిని గుర్తించడం వల్ల పార్కు , దాని పరిసర ప్రాంతాల ప్రజలు కొంత ఆందోళన చెందుతున్నారు.ఈ ప్రాంతంలోని చాలా భూములను మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులతో పాటు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ నిర్మాణాల కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులు కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్నారు. ఇప్పుడు రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం మరోసారి భూసేకరణ చేపట్టనుండటంతో.. తాము రెండోసారి నిర్వాసితులు కావాలసి వస్తుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఇప్పటికే అధికారులు నిర్వహించిన సర్వేలో దాదాపు 5 వేల ఎకరాల వరకు భూమిని సేకరించాల్సి ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందులో దాదాపు 90 శాతం భూసేకరణ పూర్తయినట్లు సమాచారం. ఉమ్మడి మెదక్ జిల్లాలోనే 110 కిలోమీటర్ల మేర రహదారి ఉండనున్నందున.. ఇక్కడ సుమారు 4500 ఎకరాల భూమిని సేకరించాల్సి వస్తుందని అంచనా వేస్తున్నారు.ఆరు వరుసల రహదారి నిర్మాణం కోసం అదనంగా భూమి అవసరమవుతుందా లేదా అనే విషయంపై అధికారులు ప్రస్తుతం కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. తెలం గాణ రాష్ట్రంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుప డనుంది. గ్రామాల పరిధిలో భూసేకరణ ఇలా సాగింది. అందోలు పరిధిలో 5 గ్రామాల్లో 8.5 కి.మీ, గజ్వేల్ పరిధిలో 17 గ్రామా ల్లో 32 కి.మీ, తుప్రాన్ డివిజన్ పరిధిలో 14 గ్రామాల్లో 28 కి.మీ వరకు భూసేకరణ పూర్తయినట్లు అధికారలు పేర్కొన్నారు.

# ఏపీ కేబినెట్ సమావేశం.. చర్చకు రానున్న అమరావతి ఫేజ్ 2!



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరగనున్న ఆంధ్రప్రదేశ్ కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలు చర్చకు రాబోతున్నాయి. మరి ఆ ఎజెండాలో ఉన్న అంశాలేంటి? అమరావతికి సంబంధించి ప్రభుత్వ ప్రణాళికలేంటి? తెలుసుకుందాం.ఇటు పాలనతో పాటు అటు రాజధాని అమరావతి నిర్మాణంపై కూడా వేగం పెంచింది కూటమి ప్రభుత్వం. అమరావతి సహా ఏపీ అభివృద్ధి అంశాలపై ప్రధానంగా చర్చించేందుకు ఏపీ మంత్రివర్గం మరోసారి సమావేశం కానుంది. మంగళవారం(ఏప్రిల్ 15) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు కేబినెట్ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదం తెలపనుంది మంత్రివర్గం.అమరావతి రాజధాని నిర్మాణంలో ఫేజ్ 2 భూసేకరణపై చర్చించి కీలక నిర్ణయం తీసుకోనుంది కేబినెట్. అలాగే సీఆర్డీయే 46వ అథారిటీలో ఆమోదించిన అంశాలన్నింటికీ ఏపీ క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. రాజధాని అమరావతి నిర్మాణం కోసం సీఆర్డీయే కమిషనర్ నిధులు సమీకరించుకునే అంశంపై మంత్రులు చర్చించనున్నారు. అనంతరం నిధుల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇవ్వనుంది. అలాగే ఉండవల్లి, పెనుమాక రైతుల జరీబు భూములకు రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చే అంశంపై సీఆర్డీయే అథారిటీ తీసుకున్న నిర్ణయానికి క్యాబినెట్లో అనుమతి లభించనుంది.మరోవైపు ఆంధ్రప్రదేశ్ నూతన అసెంబ్లీ, హైకోర్ట్ భవనాల టెండర్లకు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది. 5వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన అంశాలకు సైతం క్యాబినెట్‌లో గ్రీన్ సిగ్నల్ పడనుంది. కొత్తగా రూ.30,667 కోట్ల పెట్టుబడులు.. 32,133 ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనలకూ ఆమోదముద్ర వేయనున్నారు మంత్రులు. అలాగే రాజధానిలో ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు చేసే అంశంపైనా చర్చించి ఆమోదం తెలపనున్నారు.

# ఏపీలో 2 నెలల పాటూ చేపల వేటపై నిషేధం..



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో చేపల వేట నిషేధం అమల్లోకి వచ్చింది. ఇది 61 రోజుల పాటు కొనసాగుతుంది. మత్స్య సంపదను కాపాడటానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమయంలో మర బోట్లు, ఇంజిన్ బోట్లు వేటకు వెళ్లకూడదు. మత్స్యకారులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోంది. గతంలో రూ.10 వేలు ఇవ్వగా, కూటమి ప్రభుత్వం రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. త్వరలో లబ్ధిదారులను గుర్తించనున్నారు. ప్రభుత్వ ఆదేశాల కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో సోమవారం అర్ధరాత్రి నుంచి చేపల వేట నిషేధం అమల్లోకి వచ్చింది. ఈ నెల 15 నుంచి జూన్ 15 వరకు 61 రోజుల పాటు చేపల వేట నిషేధం అమల్లో ఉంటుంది. మత్స్య సంపదను కాపాడటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏటా రెండు నెలల పాటూ చేపల వేటపై నిషేధం విధిస్తారు. ఈ రెండు నెలల సమయంలో చేపలు, రొయ్యలు గుడ్లు పెట్టి పిల్లల్ని చేస్తాయి. అందుకే రెండు నెలల పాటు వేటను ఆపేస్తారు.. ఈ సమయంలో మర బోట్లు, ఇంజిన్ బోట్లు వేటకు వెళ్లరాదు. అయితే స్థానికంగా కర్ర తెప్పలకు మాత్రం అనుమతి ఉంది.. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటారు.ఈ రెండు నెలల పాటూ అధికారులు మత్స్యకారులు నిబంధనలు ఉల్లంఘించకుండా చూస్తారు. మత్స్యకారులు నిబంధనలు తప్పితే వారిపై కేసులు నమోదు చేస్తారు. అంతేకాదు ప్రభుత్వ పథకాలకు కూడా దూరం అవుతారు. కాబట్టి మత్స్యకారులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు అధికారులు. ఏపీలో మత్స్యకారులు వేట నిషేధం సమయంలో ఉపాధి కోల్పోతున్నందుకు ప్రభుత్వం వారికి అండగా నిలిచింది. గతంలో చేపల వేట నిషేధం 40 రోజులు ఉంటే.. దానిని 60 రోజులకు పెంచారు. గతంలో చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు బియ్యం ఉచితంగా అందించేవారు. ఆ తర్వాత ఆ స్థానంలో మత్స్యకార భరోసా వచ్చింది.

**వైసీపీ వాళ్లకు ఆ హక్కు లేదు.. బొత్సకు అచ్చెన్నాయుడు కౌంటర్**

2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.. ఆ తర్వాత బియ్యానికి బదులు రూ.2 వేల చొప్పున సాయం అందించింది.. దానిని రూ.4 వేలుకు పెంచారు. ఆ తర్వాత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మత్స్యకార భరోసాను రూ.10 వేలకు పెంచారు. 2024 ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం.. తాము అధికారంలోకి వస్తే చేపల వేట నిషేధ సమయంలో ఒక్కో మత్స్యకారునికి రూ.20 వేల చొప్పున పరిహారం అందిస్తామని హామీ ఇచ్చింది. అందుకు తగిన విధంగా ఈ ఏడాది బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయించారు.. ఈ నెల కానీ, మే నెలలో కానీ మత్స్యకారులకు భరోసా అందిస్తామని ప్రభుత్వం చెబుతోంది. అయితే ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు విడుదల కావాల్సి ఉంది.. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే సర్వే నిర్వహించి లబ్ధిదారుల్ని గుర్తిస్తామని చెబుతున్నారు అధికారులు.

# పదో తరగతి విద్యార్థులకు అలర్ట్.. మరోవారంలోనే పబ్లిక్ పరీక్షల ఫలితాలు విడుదల!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 2024-25 విద్యా సంతవత్సరానికి ఏప్రిల్ 1వ తేదీన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగిసిన సంగతి తెలిసిందే. ఇక జవాబు పత్రాల మూల్యాంకనం కూడా ఏప్రిల్ 3 నుంచి ప్రారంభమవగా.. ఏప్రిల్ 9వ తేదీతో ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లా కేంద్రాల్లో మూల్యాంకనం చేపట్టారు. ప్రస్తుతం మార్కులను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేస్తున్నారు. ఇది కూడా దాదాపు తుది దశకు చేరుకుంది. దీంతో వారంలోపు పదో తరగతి పరీక్షల ఫలితాలు వెల్లడించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని సవ్యంగా కుదిరితే ఏప్రిల్ 22వ తేదీన టెన్త్ ఫలితాలు విడుదల చేయాలని విద్యాశాఖ భావిస్తోంది. ఎప్పుడెప్పుడాని ఫలితాల కోసం ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్న విద్యార్థుల నిరీక్షలకు మరో వారంలో తెరపడనుంది.కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 17 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 6,49,884 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. అలాగే ఏప్రిల్ 3 నుంచి 7 వరకు సార్వత్రిక విద్యాపీఠం పది, ఇంటర్మీడియట్ పరీక్షలు కూడా మార్చి 17 నుంచి మార్చి 28 వరకు జరిగాయి. ఈ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం కూడా ముగిసింది. ఈ పరీక్షల ఫలితాలు కూడా త్వరలోనే వెల్లడించే అవకాశం ఉంది. ఇప్పటికే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు వెల్లడించిన సర్కార్.. ఇంటర్ విద్యార్థులు ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లతోపాటు 'మిత్రా' వాట్సప్ యాప్‌లో కూడా నేరుగా చెక్ చేసుకునేందుకు వెసులుబాటు కల్పించింది. ఇదే మాదిరి పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితలు కూడా వాట్సప్ ద్వారా నేరుగా చెక్ చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.మరోవైపు పదో తరగతి పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనం కూడా ఏప్రిల్ 15వ తేదీతో ముగియనుంది. ఏప్రిల్ 7 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 19 కేంద్రాల్లో మూల్యాంకనం ప్రారంభమవగా నేటితో మూల్యాంకనం ముగిసే అకవాశం ఉంది. అనంతరం మార్కులను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేసి, చకచకాల ఫలితాల వెల్లడికి ఆ రాష్ట్ర విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది.

# మూతపడ్డ ఢిల్లీ విమానాశ్రయం టెర్మినల్ 2

న్యూఢిల్లీ : దేశరాజధాని ఢిల్లీ ఎయిర్‌పోర్టులో టెర్మినల్ 2 మూతపడింది.. టెర్మినల్ 2ా ఇతర రెండు టెర్మినల్స్ (టీ1, టీ3) తో పోలిస్తే నాణ్యత ప్రమాణాల్లో వెనుకబడి ఉందని ప్రయాణీకుల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో విమానాశ్రయ అభివృద్ధిపై దృష్టి పెట్టింది జిఎంఆర్ సంస్థ. ప్రస్తుతం టెర్మినల్-2 ఆధునీకరణ, నిర్మాణ పనుల కారణంగా టెర్మినల్ 2 ఆపరేషన్స్ నిలిపివేశారు అధికారులు. మూడున్నర నెలల పాటు జులై 31 వరకు టీ2 టెర్మినల్ మూసి ఉండనుంది. ఈ టెర్మినల్‌ను మరింత అధునాతనంగా మార్చేందుకు విస్తృతమైన పునరుద్ధరణ పనులు చేపట్టాలని విమానాశ్రయాన్ని నిర్మించి, నిర్వహిస్తున్న సంస్థ జీఎంఆర్ గ్రూపు భావించింది. ప్రస్తుతం అభివృద్ధి పనుల్లో సెల్ఫ్ సర్వీస్ బ్యాగేజీ కియోస్కులు, బ్యాగేజీ నిర్వహణ వ్యవస్థలు, సెల్ఫ్-చెక్-ఇన్ సౌకర్యాలు వంటివి ఉన్నాయి. ఈ మార్పుల తర్వాత టెర్మినల్-2ను అంతర్జాతీయ కార్యకలాపాలు నిర్వహించే టెర్మినల్-3 (టీ3)కు కొనసాగింపుగా.. లేదా గతంలో మాదిరి డొమెస్టిక్ సేవల కోసం వినియోగించే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రతిరోజూ టీ2 నుంచి 270 విమానాలు ఆపరేషన్స్ నిర్వహిస్తాయి..ఇప్పుడు ఇవన్నీ టీ1 నుంచి సేవలను కొనసాగించనున్నాయి. %%1 టెర్మినల్ లో ప్రయాణికుల రద్దీ పెరగకుండా విమాన సర్వీసులకు అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేశారు ఎయిర్‌పోర్ట్ అధికారులు. ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ విమానాశ్రయంలో మొత్తం మూడు టెర్మినళ్లు ఉన్నాయి. ఇందులో టెర్మినల్-1, టెర్మినల్-2 నుంచి దేశీయ విమాన సర్వీసులు నడుస్తుండగా.. టెర్మినల్-3లో డొమెస్టిక్‌తో పాటు ఇంటర్నేషనల్ విమాన సర్వీసులు నడుస్తున్నాయి. ఈ మూడు టెర్మినళ్లలో 2, 3 టెర్మినళ్లు ఒకదానికి ఆనుకుని మరొకటి పక్కపక్కనే ఉన్నాయి. రెండింటికీ ప్రత్యేక ఎయిర్‌పోర్ట్ లైన్ మెట్రో రైల్ సదుపాయం కూడా ఉంది.

దేశంలోనే టాప్ ఎయిర్ పోర్టుగా ఢిల్లీ విమానాశ్రయం

ఢిల్లీ విమానాశ్రయంలో ప్రపంచంలోని అగ్రశ్రేణి విమానాశ్రయాల్లో ఒకటిగా.. వరుసగా ప్రపంచ ర్యాంకింగ్‌లోనూ అగ్రస్థానంలో కొనసాగుతూ వస్తోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునిక హంగులతో ఉండే ఈ విమానాశ్రయంలో సేవల్లో నాణ్యత, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిం చుకుని ప్రయాణికులకు సులభతరమైన చెక్ ఇన్ సేవలు అందించడం వంటివి ఎన్నో ఇక్కడ లభ్యమవుతాయి. చేతిలో ఎలాంటి ధృవపత్రాలను చూపించాల్సిన అవసరం లేకుండా డిజియాత్ర వంటి టెక్నాలజీతో ప్రయాణికుడి మొబైల్ ఫోన్, ముఖం స్కాన్ చేయడం ద్వారా అతడి గుర్తింపును నిర్ధారించుకుని గేట్లు తెరుచుకునే సదుపాయం కూడా ఇక్కడ ఉంది. అయితే ఇవ్వన్ని టీ3, టీ2 టెర్మినల్ వద్ద మాత్రమే అందుబాటులో ఉన్నాయి



ప్రయాణికులపై ప్రభావం

టీ-2 మూసివేతతో, ఈ టెర్మినల్ నుంచి నడిచే 122 ఇండిగో విమానాలు టెర్మినల్ 1 (టీ1) కి మారనున్నాయి. ఈ మధ్యనే టెర్మినల్-1ను విస్తరించడంతో పాటు మరింత ఆధునీకరించిన విషయం తెలిసిందే. తద్వారా టెర్మినల్-1 నిర్వహణ సామర్థ్యం కూడా పెరిగింది. అంటే టెర్మినల్-2 మూసివేత కారణంగా ఇతర రెండు టెర్మినళ్లపై ఎలాంటి అదనపు భారం ఉండదు. కాకపోతే టెర్మినల్-2 ద్వారా ఇన్నాళ్లుగా ప్రయాణం చేస్తున్న ప్రయాణికులకు మెట్రో రైల్ సదుపాయం ఉండదు. టెర్మినల్-1 ను కూడా మెట్రో రైల్‌కు అనుసంధానం చేస్తున్నప్పటికీ.. మిగతా రెండు టెర్మినళ్ల మాదిరిగా నేరుగా ప్రత్యేక ఎయిర్‌పోర్ట్ లైన్‌తో కనెక్టివిటీ లేదు. దీంతో ఈ టెర్మినల్‌కు చేరుకోవాలంటే రోడ్డు మార్గంపైనే ఎక్కువగా ఆధారపడాల్సి వస్తోంది. అయితే టెర్మినల్-1 ఆధునీకరణ తర్వాత ఏటా 40 మిలియన్ల మంది ప్రయాణీకులను నిర్వహించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. టీ2 నుంచి టీ1 కి విమానాల మార్పు కారణంగా, ప్రయాణీకులు తమ ఎయిర్‌లైన్స్‌తో ముందుగానే సంప్రదించి, విమాన షెడ్యూల్, టెర్మినల్ సమాచారాన్ని ధృవీకరించుకోవాల్సి ఉంటుంది. లేదంటే చివరి నిమిషంలో ఉరుకులు పరుగులతో తమ విమానాలను మిస్సయ్యే ప్రమాదం ఉంది.ఢిల్లీ విమానాశ్రయాన్ని నిర్వహిస్తున్న జీఎంఆర్ గ్రూప్, బహుళ దశల్లో అభివృద్ధి పనులను చేపడుతోంది. కామన్వెల్త్ గేమ్స్ ముందు టీ-3 నిర్మాణం, 4వ రన్‌వే, భారతదేశంలో మొట్టమొదటి ఎలివేటెడ్ క్రాస్ టాక్సీవే వంటి అనేక ప్రాజెక్టులను పూర్తి చేసింది. తాజాగా టీ-2 పునరుద్ధరణ ద్వారా విమానాశ్రయాన్ని ప్రపంచ స్థాయి హబ్‌గా మార్చే దిశలో ముందడుగు వేస్తోంది.

# ఒక్క అడుగు..15 బావులకు జీవం పోసింది..ఆమె సేవను ప్రకృతే మెచ్చింది..ఇంతకు ఎవరామే!

న్యూఢిల్లీ : తమిళనాడు దిండుక్కల్ జిల్లాలోని చిన్నాళంపట్టి గ్రామానికి చెందిన మధు మంజరి ఓ ఆర్కిటెక్ట్..ఆమె కూడా అందరిలానే సిటీలో జాబ్ చేస్తూ పెద్ద పెద్ద బంగ్లాలు, ఫామ్‌హౌజ్‌లను డిజైన్ చేసేది. మూడేళ్లపాటు ఓ ఆర్కిటెక్చర్ సంస్థలో ఉంద్యోగం చేసింది. మంచి జీతం, సిటీ కల్చర్ ఇలా మంచి లైఫ్ లీడ్ చేసింది.అంతా బాగానే ఉన్న ఎక్కడో ఏదో ఓ అసంతృప్తి. అప్పుడే ఆమె మనస్సు అక్కడ లేదని గ్రహించింది. ఆర్కిటెక్చర్ సంస్థలో పనిచేస్తున్నప్పుడు వాళ్లకు ఓ ప్రాజెక్టు వచ్చింది. అదే హైదరాబాద్‌లోని మెట్లబావిని పునరుద్దరించడం. ఎన్నో ఏళ్లనుంచి పాడుపడిపోయిన ఈ మెట్లబావిని వీళ్లు అద్భుతంగా పునరుద్ధరించారు.అప్పుడే ఆమె పనిచేస్తున్న సంస్థ తమిళనాడులోని కుక్కూ సంస్థతలో భాగమని తెలుసుకుంది.



తిరువణ్ణామలై సమీపంలోని సింగరపేటై ఉన్న ఈ సంస్థను సందర్శించింది. ఈ సంస్థ ఇక్కడి స్థానిక పిల్లలకు విద్య నేర్పేందుకు కృషి చేస్తోంది. దీంతో ఆమె తను చేస్తున్న ఉద్యోగాన్ని వదిలి ఆ సంస్థలో చేరింది. అక్కడి ప్రాంతాల్లో నీళ్లు లేక జనాలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని చూసింది. బిందెడు నీళ్ల కోసం కిలోమీటర్లు నడిచివెళ్లే స్త్రీల భారాన్ని తగ్గించాలనుకుంది. అప్పుడే పాత బావుల్ని పునరుద్ధరిస్తే నీటి సమస్యను తగ్గించొచ్చనే నిర్ణయానికి వచ్చింది. కుక్కూ సంస్థకు చెందిన 15 మంది వాలంటీర్లతో కలిసి పురాతన బావులను పునరుద్ధరించే కార్యక్రమం చేపట్టింది.కానీ ఈమె చేయాలనుకున్న పని అంత సులువుగా కాలేదు..దానికి ఎంతో కష్టపడాల్సి వచ్చింది. పూడుకుపోయిన బావులను పునరుద్ధరిద్దామని వెళ్లిన వీళ్లకు ఎన్నో సమస్యలు ఎదురయ్యాయి. కొన్ని గ్రామాల్లో మూఢనమ్మకాల కారణంగా ఎన్నో బావులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. అందువల్లే ఆ బావులను బాగు చేద్ధామని వెళ్లిన వీళ్లకు కొన్ని గ్రామాల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. వారికి సాయం చేయడానికి కూడా ఎవరూ ముందుకు రాలేదు. కొన్ని ప్రాంతాల్లో బావులను పునరుద్ధరించడానికి రెండు, మూడు నెలల సమయం పట్టింది. కానీ కొన్ని గ్రామాల్లోని గ్రామస్థులు వాళ్ల ప్రయత్నాన్ని అర్థం చేసుకుని పనుల్లో తలో చేయి వేసేవారు. అలా సహాయం చేసిన వారికి కూలీ డబ్బులిచ్చేవాళ్లు. ఇలా బావులకు అయ్యే ఖర్చు కోసం కుక్కూ సంస్థ తరపున వీరు క్రౌడ్ ఫండింగ్ చేసేవారు. వీళ్లు పునరుద్ధరించే ఒక్కో బావికి సుమారుగా రూ.3లక్షల దాకా ఖర్చు అయ్యేది. ఇలా వీరు రెండేళ్లలో 15కుపైగా బావులను పునరుద్ధరించినట్టు తెలుస్తోంది.అయితే వీరు ఈరోడ్ జిల్లాలో ఉన్న ఒక బావిని పునరుద్దరించినప్పుడూ ఓ ఆసక్తికరణ సంఘటన చోటుచేసుకుంది. ఈబావి అడవికి దగ్గరగా ఉండడంతో పశువులు, అడవి జంతువులు ఇక్కడిని నీరు తాగడానికి వస్తుంటాయి. అయితే వాటికి నీళ్లు తాగేందుకు వీలుగా ఉండేలా బావిని నిర్మించాలని అక్కడి గ్రామస్తులు కోరారు. దీంతో వాళ్లు అర్చి లాంటి నిర్మాణంతో బావిని పునరుద్దరి ంచారు. అయితే వీళు ఆ బావిని ప్రారంభించడానికి ముందురోజు ఓ ఏనుగుల గుంపు వచ్చి అక్కడ నీళ్లు తాగి వెళ్లింది. దీంతో ఏనుగులే ఈ బావిని ప్రారంభించినట్టు అయ్యింది. మనం మంచి పనులు చేస్తే ప్రకృతి ఎప్పుడూ మనకు సహకరిస్తుందనడానికి ఇదొక నిదర్శనం.

# Keerthana Kunnath's Photography Celebrates Kerala's Female Bodybuilders



....In Kerala, photographer Keerthana Kunnath is shining a spotlight on female bodybuilders who are challenging societal norms through her lens. Her photo series, "Not What You Saw," captures the essence of these athletes, showcasing them against Kerala's stunning natural backdrops. The subjects, clad in attire that combines elements of femininity and strength, are making a bold statement in a state where their sport is often seen as taboo. Kunnath's work celebrates their dedication and the silent rebellion against the conventional expectations of femininity in Kerala.Kunnath's journey into the world of female bodybuilding photography was sparked by a chance encounter with a bodybuilder's Instagram profile. This discovery led her to delve deeper into a sport where women are defying societal and familial expectations by pursuing their passion. The athletes she photographs, though not personally acquainted, share a bond through their commitment to bodybuilding, a community strengthened by social media and competitions. These women, by embracing their muscularity and the discipline of the sport, are not only reshaping their bodies but also challenging entrenched norms about female appearance and strength.Female bodybuilding in India is gradually gaining recognition at a professional level, with the International Fitness and Bodybuilding Federation (IFBB) starting to acknowledge the contributions and achievements of women in the sport. A significant milestone was reached in 2016 when Deepika Chowdhury, transitioning from her career as a molecular biologist, became the first Indian woman to obtain professional status in bodybuilding. This marks a notable advancement for female bodybuilders in a country where their participation in the sport has historically been limited.Initially, Kunnath set out to document Kalaripayattu, a traditional martial art of Kerala known for its gender-neutral approach. However, her focus shifted towards the emerging trend of women participating in bodybuilding. Through her lens, Kunnath captures these women in powerful poses against the dramatic landscapes of Kerala - from the frothy shores to the rugged terrains and the serene palm groves. By donning unconventional attire for their photo shoots, these athletes signify a blend of strength and femininity, challenging the traditional perceptions of women's roles and appearances in Indian society.Kerala's scenic beauty serves as a dramatic backdrop for these portraits, highlighting the contrast between the state's serene environment and the intense determination of the female bodybuilders. The juxtaposition of soft landscapes with the hard lines of muscular physiques presents a visual challenge to the traditional norms of femininity in Kerala. Through her photography, Kunnath not only showcases the physical strength of these women but also their courage to pursue a path less traveled, despite societal resistance.The evolution of female bodybuilding in India, exemplified by the achievements of athletes like Deepika Chowdhury, signifies a slow but impactful change in societal attitudes towards women in sports. Kunnath's photography plays a crucial role in this transformation by bringing visibility to these women and their dedication to bodybuilding. Her work encourages a reevaluation of conventional standards of beauty and strength, inviting viewers to appreciate the beauty in muscularity and the power of female bodybuilders in Kerala.In conclusion, Keerthana Kunnath's photography casts a light on the often-overlooked community of female bodybuilders in Kerala, India. By capturing their strength and defiance against societal expectations, she not only celebrates their achievements but also contributes to the broader discourse on gender norms and body image. Her work stands as a testament to the changing perceptions of femininity and strength, marking a new chapter for women in sports across India.

# 19-Year-Old Mahmood Akram Masters 46 Languages, Sets Global Records



At just 19 years old, Mahmood Akram from Chennai has captured the attention of people globally by becoming fluent in 46 languages and mastering the ability to read, write, and type in an astonishing 400 languages. This remarkable achievement has seen him break several records, showcasing a prodigious linguistic talent that began to develop from a tender age. Inspired by his father, who is also a linguist, Akram's journey into the world of languages started early, laying the foundation for what would become an extraordinary path in linguistics.Akram's exceptional ability to learn quickly was evident from the outset. He managed to grasp the English alphabet in merely six days and mastered the Tamil script within three weeks, an early indication of his remarkable skills. By the age of 12, Akram had not only embraced his passion for languages but also set a world record, further solidifying his place as a linguistic prodigy. His unique capability to learn and teach languages with remarkable ease has drawn admiration from experts across the globe.Today, Akram's pursuits extend beyond just learning languages; he is actively involved in educating others. His international travels have taken him to countries such as Myanmar and Cambodia, where he conducts language workshops aimed at inspiring students. Through these workshops, Akram shares his knowledge and passion, encouraging others to explore the rich world of languages. His efforts demonstrate not just his dedication to linguistics but also a desire to foster a love for languages in others.Currently, Akram is furthering his education by pursuing studies in English Literature and Animation. This decision reflects his continuous drive to refine his skills and expand his knowledge. Despite his numerous achievements in the linguistic field, Akram remains committed to learning and growing, a testament to his belief in the never-ending journey of education.His story is not just one of personal achievement but also highlights the significant role that passion, perseverance, and family support play in reaching one's goals. From a young age, Akram was encouraged by his family to pursue his interests, proving that with the right support and dedication, achieving greatness is within reach. Akram's journey from a curious child to a world-renowned linguist serves as an inspiration to many, illustrating the power of dedication and the impact of nurturing one's talents and passions.

# Dhoni and Gambhir Reunite at Rishab Pant's Sister's Wedding



The joyous occasion of Rishab Pant's sister's wedding in Mussoorie brought together two icons of Indian cricket, MS Dhoni and Gautam Gambhir. Their attendance, marked by a captivating group photograph with the bride and groom, has sparked widespread interest on various social media platforms. Clad in casual black T-shirts, both Dhoni and Gambhir, who have been central figures in some of the most memorable moments in Indian cricket history, appeared in high spirits. This reunion is particularly noteworthy given their pivotal roles in clinching the 2011 ODI World Cup Final for India with their exceptional performances against Sri Lanka at Mumbai's Wankhede Stadium.Dhoni and Gambhir, despite their significant contributions to Indian cricket, have navigated a complicated relationship over the years. The root of their estrangement stems from the aftermath of the 2011 World Cup victory, where Dhoni's match-winning six became an iconic moment, overshadowing Gambhir's substantial contributions in the final match. Gambhir has not shied away from voicing his discontent with the disproportionate acclaim received by Dhoni, often leading to discontent among Dhoni's extensive fanbase. In a tweet that intensified the rivalry, Gambhir urged people to move past their fixation with Dhoni's six, a statement that fueled further discord between the two camps.Over time, interactions between Dhoni and Gambhir have been scarce, making their recent appearance together all the more significant. This photograph not only serves as a reminder of their shared history and achievements on the cricket field but also hints at a possible thawing of tensions. As fans of the sport celebrate this rare moment of camaraderie, it raises hopes for more such public engagements in the future, potentially easing the long-standing friction between their supporters.The complex dynamics between these two cricketing greats have often overshadowed their on-field heroics. Gambhir's candid remarks have made him a divisive figure among fans, especially those ardently supporting Dhoni. Yet, this reunion at a familial celebration points to a softer side of their relationship, away from the competitive pressures and public scrutiny that have marked their interactions in the past.As this photograph circulates across social media, it not only reignites discussions about their legendary cricket careers but also about their personal equation. The image symbolizes a moment of unity that transcends their past disagreements, offering a glimpse of mutual respect and perhaps, reconciliation. This unexpected gathering may very well lay the groundwork for diminishing the fan wars that have lingered for years, fostering a more harmonious environment amongst the cricketing community.In conclusion, the presence of MS Dhoni and Gautam Gambhir at Rishab Pant's sister's wedding has been a source of much excitement for cricket enthusiasts. Their shared smiles in a single frame serve as a powerful reminder of their contributions to Indian cricket, despite the complexities of their relationship. As this photograph makes its rounds, it's a hopeful sign that past conflicts can give way to moments of unity, offering a lesson in sportsmanship and respect.

# Trump's Sock Comment Lightens White House Meeting Amid Inflation Talks



In a recent at the White House, President Trump's attention veered unexpectedly from discussions on inflation to the attire of Vice President JD Vance, specifically his socks. This incident occurred during a meeting with Irish Prime Minister Michael Martin, who was there for the St. Patrick's Day celebrations. Amidst a conversation that began with economic concerns, Trump's focus shifted to Vance's socks, adorned with shamrock leaves, prompting laughter from those in attendance.Trump's remark, "I like these socks. What are those socks?" not only lightened the mood but also highlighted his penchant for noticing details beyond the political discourse. His comment, "I'm trying to focus, Vance's socks are distracting me," underscored a moment of levity in an otherwise formal setting. This interaction between Trump and Vance showcases the President's unpredictable nature, even when discussing serious topics such as inflation.The choice of socks worn by Vance, which caught the President's eye, has a backstory connected to online discussions about Vance's unique fashion sense. Social media users have previously commented on Vance's preference for short trousers reminiscent of 18th-century English attire, complete with stockings. Critics suggested that Vance should consider a more contemporary style, with recommendations for longer trousers and socks that cover the ankles.This focus on Vance's attire by the President has shifted public attention momentarily from pressing national concerns. The United States faces the threat of inflation, potentially exacerbated by trade conflicts with major partners like Canada, Mexico, and China. With experts warning of an economic downturn, the brief diversion to discuss Vance's socks seems a light-hearted interlude in the face of serious economic forecasts.Despite the humorous detour to discuss fashion, the underlying concern remains the economic challenges facing the country. The discussion on inflation, interrupted by the exchange over Vance's socks, was not revisited, leaving some to ponder the implications of the current administration's policies on the nation's financial health. As the U.S. navigates these issues, moments like these serve as a reminder of the personal dynamics that play out within the highest levels of government.

# 12 years in America... couldn't find a job in India

After spending over a decade in the United States, an Indian software developer with a master's degree from the University of Michigan is facing challenges in securing employment within India's IT sector. Despite his extensive experience as a full-stack developer, his lack of familiarity with the latest cloud technologies such as Docker and Kubernetes is proving to be a significant barrier. The decision to move back to India was driven by his desire to be closer to his aging parents and to provide care for his unwell mother. Despite his efforts over the last six months, only one job interview has come his way, which did not result in employment.The developer's struggle was brought to light on a Reddit post, garnering empathy and advice from the online community. The consensus among commenters was that there is a clear need for him to update his skill set to align with current IT industry requirements. Suggestions ranged from taking on freelance projects and seeking remote work opportunities to leveraging networks within Indian technology firms and considering employment at startups. Some even recommended he explore the possibility of transferring to his American employer's Indian branch or reconnect with former colleagues to improve his job prospects.Experts in the career field echo the sentiment that staying abreast of technological advancements and actively expanding professional networks is essential for enhancing employability in India's competitive IT landscape. They emphasize the importance of adaptability and continuous learning as key to overcoming such hurdles. The advice to engage more deeply with the industry through various means highlights a pathway forward for the engineer, suggesting that with the right strategies, he can bridge the gap between his current skills and the demands of the job market.Despite the setbacks, the support from the Reddit community underscores the value of the developer's prior experience and suggests a hopeful outlook for his career transition back to India. By focusing on skill development and networking, he can navigate the challenges of re-entering the Indian IT industry and secure a position that leverages his extensive background in software development.

## "USCIS Targets OPT Students Amid Fraud Crackdown, Risk of Deportation"



....In a recent development, former international students in the United States, particularly those engaged in Optional Practical Training (OPT) programs or currently employed, are facing severe challenges due to a shift in policy enforcement by the U.S. Citizenship and Immigration Services (USCIS). A new directive, known as the 'Issue of Notice to Appear' policy by the USCIS, has put these students at risk of deportation. This initiative, part of the Department of Homeland Security (DHS), involves the issuance of notices based on undisclosed fraud investigations, potentially leading to arrest and detention. Students are being clandestinely accused of fraud related to the OPT program, marking a significant escalation in the scrutiny of international students' employment practices.The crux of the issue lies in the operation of certain companies that target recent graduates for consulting positions, specifically aiming at those holding OPT status. These entities offer employment that purportedly requires further training, for which the students are charged. Unfortunately, the quality of this training is subpar, and often, the promised projects that are crucial for fulfilling the OPT's work experience criteria are non-existent. Consequently, students find themselves in a predicament where their professional engagements are merely nominal, forcing them to pursue part-time jobs elsewhere to support themselves. This deceptive practice not only undermines the integrity of the OPT program but also places the affected students in a precarious position with immigration authorities.Despite the lack of public warnings from the DHS about these fraudulent schemes, actions are being taken against the companies involved. Through raids and investigations, DHS is collecting information on employees, including students enrolled in the OPT program. This data is then cross-referenced with existing records to identify individuals potentially involved in these scams. This secretive approach by the DHS and USCIS in labeling students as fraudsters without their knowledge has led to heightened anxiety and uncertainty among the international student community.Given these alarming circumstances, immigration analysts are urging the affected students to proactively seek legal assistance. They recommend that students approach USCIS to clarify their situations and, if possible, have their names removed from the implicated lists through a legal process. This advice underscores the importance of addressing the issue head-on, as ignoring the situation could result in severe legal and immigration consequences.In light of these developments, it's clear that international students, particularly those from India, who are pursuing or have completed their OPT in the U.S., are navigating a precarious landscape. With the DHS and USCIS intensifying their efforts to clamp down on OPT-related fraud, the need for vigilance and proactive measures has never been more critical. The community is encouraged to stay informed and seek reputable legal guidance to navigate these challenges effectively.

## India Introduces New Passport Rules for Birth Proof and Documentation

The Indian government has introduced changes to the passport application process, mandating that individuals born after September 30, 2023, exclusively use their birth certificate as proof of date of birth. This certificate must be issued by an authorized body such as the Registrar of Births and Deaths or the Municipal Corporation. This is part of the recent amendments to the Passport Rules of 1980, detailed in a notification released earlier this week. The revised regulations are set to be implemented following their publication in the official gazette.For those born before October 1, 2023, a variety of documents can serve as proof of birth. These include not only the birth certificate from a recognized authority but also other documents like a transfer or school leaving certificate, a policy bond from life insurance corporations, and even a driving license, among others. For government employees or retirees, an extract from their service record or pension order, appropriately attested, is acceptable. Additionally, Aadhaar Cards, PAN Cards, and Election Photo Identity Cards are among the documents that the Indian government accepts as proof of date of birth for passport applications.Apart from proving one's date of birth, applicants must also provide proof of address. This can be done through utility bills such as water or electricity bills, income tax assessment orders, or even a spouse's passport copy, provided it includes the applicant's name and the addresses match. For minors, a parent's passport copy can be submitted. Moreover, a declaration from the head of an orphanage or child care home is valid for those without standard proof of date of birth. The use of an Aadhaar Card is encouraged as it can speed up the passport application process.The process of obtaining an Indian passport requires applicants to submit specific documents to verify both their date of birth and address. For individuals applying for a passport who were born on or before September 30, 2023, the list of acceptable documents is extensive. It includes educational certificates, insurance policy documents, government service records, and various identity cards issued by state and central




government bodies. For proof of address, documents like a rent agreement, bank account passbook, and certificates from employers of reputed companies are valid.This update to the Passport Rules of 1980 signifies the Indian government's effort to streamline the passport application process and ensure the authenticity of applicants' information. By requiring a birth certificate for those born after a certain date and providing a comprehensive list of alternative documents for others, the government aims to facilitate a smoother application process while maintaining security and verification standards.


## Father Kills Daughter Over Love Affair in Anantapur Tragedy

On March 1, in a harrowing incident that shook the Kasapuram village of Anantapur, T Ramanjaneyulu, a 55-year-old man, took the life of his 20-year-old daughter, T Bharati, in a brutal act sparked by her love affair. Police reports reveal that Ramanjaneyulu, unable to accept his daughter's relationship, resorted to hanging her in an isolated location around 1 pm. To further conceal the crime, he drenched her body in petrol and set it on fire, aiming for complete immolation. This act of violence highlights the extreme measures taken by a father against his daughter's defiance and love life.The tragedy unfolds further details about Bharati and her relationship. Described as deeply in love, Bharati had been with her boyfriend for five years, a relationship that faced strong opposition from both families. Despite the disapproval, Bharati, who was pursuing her graduation in Kurnool, and her boyfriend, a fellow student in




Hyderabad, continued their relationship. Bharati's commitment to her love was so profound that she had once threatened to end her life over it. Her refusal to end the affair and her threats of suicide reportedly pushed her father over the edge, leading to the fateful day in Kasapuram.Bharati's background paints a picture of a young woman with promise and expectations placed upon her. Among four daughters, she stood out as the only one who pursued higher education. Her parents, especially her father, had high hopes for her future, seeing her education as a beacon of success for the family. Unfortunately, her aspirations and her family's dreams were cut short in the most tragic manner.In the aftermath of Bharati's death, Ramanjaneyulu surrendered to the authorities, prompting police action. The police are now proceeding with legal actions against him under BNS Section 103, signifying the gravity of the crime committed. This incident not only sheds light on the fatal consequences of familial disputes over personal choices but also underscores the societal pressures and expectations that can lead to such extreme outcomes.Conclusively, the loss of Bharati is a grim reminder of the complexities surrounding family dynamics, love, and societal norms. It raises critical questions about autonomy, love, and the lengths to which familial disapproval can tragically lead. As the legal process unfolds, it serves as a stark instance of how deeply personal decisions can result in irreversible actions and loss.







# ఐపీఎల్ గాలి తీసిన సూపర్ స్టార్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025, 18వ ఎడిషన్ రసవత్తరంగా సాగుతోంది. ఎట్టకేలకు చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఓ మ్యాచ్‌లో గెలిచింది. లక్నో సూపర్ జెయింట్స్‌పై విజయఢంకా మోగించింది. ఈ టోర్నమెంట్‌లో సీఎస్‌కేకు ఇది రెండో గెలుపు మాత్రమే. ఇప్పటివరకు ఆడిన ఏడు మ్యాచ్‌లల్లో రెండింట్లో నెగ్గింది. మొత్తం నాలుగు పాయింట్లతో టేబుల్‌లో అట్టడుగున నిలిచింది.నేడు- పంజాబ్ కింగ్స్, కోల్‌కత నైట్ రైడర్స్ తలపడనున్నాయి. ఈ సాయంత్రం 7:30 గంటలకు ముల్లాన్‌పూర్ స్టేడియంలో మ్యాచ్ మొదలవుతుంది. ఈ రెండు జట్లు కూడా తాము ఆడిన చివరి మ్యాచ్‌లల్లో ఘన విజయాన్ని సాధించినవే. వాటి ఖాతాలో ఆరు చొప్పున పాయింట్లు ఉన్నాయి. పాయింట్ల పట్టికలో 5, 6 స్థానాల్లో ఉన్నాయి.కోట్లాదిమందిని టీవీలకు అతుక్కుపోయేలా చేస్తోన్న ఐపీఎల్, క్రికెట్ టోర్నమెంట్లపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు సాకర్ సూపర్ స్టార్ కెవిన్ డీ బ్రునె. యూరప్‌లో క్రికెట్‌ను ఎవరూ చూడరని చెప్పాడు. ఆ గేమ్‌కు ఏ మాత్రం ఆదరణ లేదని పేర్కొన్నాడు. మాంచెస్టర్ సిటీ ఫుట్ బాల్ క్లబ్‌కు ప్రాతినిథ్యాన్ని వహిస్తోన్నాడు కెవిన్. ఆ జట్టు మిడ్ ఫీల్డర్.సిటీ మీడియా టీమ్ కోసం నిర్వహించిన ఓ ఏఐ షోడౌన్ అనే గేమ్ షోలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా షో ప్రజెంటర్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చాడు. యూరప్‌లో అయిదు మోస్ట్ పాపులర్ స్పోర్ట్స్ ఏదంటూ అడిగిన ప్రశ్నకు తొలుత అతను సరైన సమాధానం చెప్పలేకపోయాడు.దీనితో ప్రజెంటర్ జోక్యం చేసుకుని ఓ లిస్ట్ ఇచ్చాడు. ఇందులో- ఫుట్‌బాల్, క్రికెట్, బాస్కెట్‌బాల్, టెన్నిస్, ఫార్ములా 1 గేమ్స్ ఉన్నాయి. క్రికెట్‌కు రెండో స్థానం ఇవ్వడం పట్ల కెవిన్ అభ్యంతరం వ్యక్తం చేశాడు. యూరప్‌లో అత్యంత ప్రజాదరణ పొందన స్పోర్ట్స్‌లో క్రికెట్‌కు రెండో స్థానం అనేది పచ్చి అబద్ధమని అన్నాడు.యూరప్‌లో క్రికెట్ ఎవరు చూస్తారంటూ షో ప్రజెంటర్‌కు ఎదురు ప్రశ్న వేశాడు. క్రికెట్‌ను ఎగబడి చూస్తారని తాను అనుకోవట్లేదని వ్యాఖ్యానించాడు. ఈ లిస్ట్‌లో ఆయా స్పోర్ట్స్‌కు ఇచ్చిన ర్యాంక్‌లన్నీ కూడా నిజమేనంటూ ధృవీకరించినప్పటికీ- కెవిన్ మాత్రం వెనక్కి తగ్గలేదు. క్రికెట్‌కు ఆదరణ లేదనే మాటకు కట్టుబడి ఉన్నానని చెప్పాడు.ఈ కామెంట్స్- సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. క్రికెట్ ప్రేమికులు దీనిపై ఘాటుగా రిప్లై ఇస్తోన్నారు. అంతర్జాతీయంగా క్రికెట్ ఆడే యూరప్ దేశాల్లో ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఐర్లాండ్ ఉన్నాయని గుర్తు చేశారు. ఆమ్‌స్టర్‌డామ్‌లో ఒక్కసారి తిరిగితే- ఐపీఎల్ ప్రపంచంలోకి వెళ్లినట్టవుతుందని, లీసెస్టర్‌లో 75 శాతం మంది క్రికెట్‌ను ఇష్టపడతారంటూ కామెంట్స్ పోస్ట్ చేశారు.

## పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో విరాట్ కోహ్లీ క్రేజ్.. మామూలుగా లేదు..!

భారత దిగ్గట బ్యాటర్ విరాట్ కోహ్లీకి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. భారత్ గురించి తరచుగా చెడుగా మాట్లాడే పాకిస్తాన్ లాంటి దేశంలో కూడా విరాట్ కోహ్లీకి అభిమానులు ఉన్నారు. ఇండియాలో జరుగుతున్న ఐపీఎల్ 2025 లాగానే.. పాకిస్తాన్ సూపర్ లీగ్(%ూూ%) 2025 పొరుగుదేశమైన పాకిస్తాన్‌లో ప్రస్తుతం జరుగుతోంది. పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో భాగంగా సోమవారం రావల్పిండి క్రికెట్ స్టేడియంలో ఇస్లామాబాద్ యునైటెడ్, పెషావర్ జల్మి జట్ల మధ్య ఒక మ్యాచ్ జరిగింది. అక్కడ విరాట్ కోహ్లీ క్రేజ్ కనిపించింది.ఆ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అభిమాని కూడా కనిపించాడు. ఆ అభిమాని ధరించిన జెర్సీపై విరాట్ కోహ్లీ ఐకానిక్ నంబర్ 18 అని రాసి ఉంది. ఈ అభిమాని ఫోటో వెంటనే సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ మ్యాచ్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టు పెషావర్‌ను 102 పరుగుల తేడాతో ఓడించింది. ఈ సీజన్‌లో పాకిస్థాన్ సూపర్ లీగ్ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ అభిమాని కనిపించడం ఇదే మొదటిసారి కాదు.శనివారం ముల్తాన్ సుల్తాన్స్, కరాచీ కింగ్స్ మధ్య మ్యాచ్ ప్రారంభానికి ముందు కరాచీలోని నేషనల్ స్టేడియం వెలుపల ఉన్న ఒక అభిమాని ఫోటో వైరల్ అయింది. అందులో ఆ వ్యక్తి విరాట్ కోహ్లీ పేరు, జెర్సీ నంబర్ 18 ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జెర్సీని ధరించి కనిపించాడు.విరాట్ కోహ్లీ గురించి చెప్పాలంటే.. ప్రస్తుతం ఐపీఎల్ 2025లో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం కోహ్లీ ఆర్సీబీ తరపున ఆడుతున్నాడు. ప్రతిసారీ లాగే ఈ సీజన్ లో కూడా విరాట్ కోహ్లీ బ్యాట్ నిప్పులు చెరుగుతోంది. విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 6 మ్యాచ్ ల్లో 62 సగటుతో, 143 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్ తో 248 పరుగులు చేశాడు. ఇందులో మూడు అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్ టోర్నమెంట్ లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో విరాట్ కోహ్లీ ఐదో స్థానంలో ఉన్నాడు. ఆర్సీబీ జట్టు విషయానికొస్తే ఆర్సీబీ 6 మ్యాచ్‌ల్లో నాలుగు విజయాలతో పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉంది. ఈ సీజన్‌లో జట్టు అద్భుతమైన ప్రదర్శనకు విరాట్ కోహ్లీ ఫామ్ కూడా ఒక కారణం.


# మాస్ రాజాకు మద్రాస్‌లో కేరాఫ్ అడ్రస్ ఆయనే!



కెరీర్‌లో టాప్ రేంజ్‌కి చేరుకున్న వారి జీవితాల్లో ప్రారంభం రోజులు చాలా ఆసక్తిని రేకెత్తిస్తుంటాయి. కెరీర్ తొలి నాళ్లలో వాళ్లు పడిన స్ట్రగుల్, ఎదుర్కొన్న అవమానాలు, పోగొట్టుకున్న అవకాశాలు, తిరిగి దక్కించుకున్న ఛాన్స్‌లు చాలా ప్రత్యేకం. అలాంటి ఓ ప్రత్యేకమైన స్టోరీ మాస్ మహారాజా రవితేజ సినీ జర్నీ వెనుక ఉందట. ఈ విషయాన్ని తాజాగా నిర్మాత మల్లిడి సత్యనారాయణ ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. రవితేజ కెరీర్ ఎలా మొదలైంది. తను ఎలా రైజ్ అయ్యాడు?. అతని వల్ల ఎలాంటి నష్టాన్ని తాను ఎదుర్కొన్నది వివరంగా వెల్లడించారు.మాస్ మహారాజా రవితేజ హీరోగా అరంగేట్రం చేయడానికి ముందు డైరెక్షన్ టీమ్‌లో వర్క్ చేసిన విషయం తెలిసిందే. 1998లో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాలని మద్రాస్ వెళ్లిన రవితేజ అక్కడే గుణశేఖర్, వైవీఎస్ చౌదరిలతో కలిసి ఒకే రూములో ఉన్నారట. అలా ఉంటూ అవకాశాల కోసం ఎదురు చూస్తున్న క్రమంలో విజయశాంతి కర్తవ్యంలో తొలిసారి నటించే అవకాశం దక్కిందట. అసిస్టెంట్ డైరెక్టర్‌గా క్రిమినల్, ఆజ్ కా గూండారాజ్, ప్రతిబంధ్ వంటి సినిమాలకు పనిచేశారు.ఆ తరువాత కృష్ణవంశీతో పరిచయం ఏర్పడటంతో ఆయన నిన్నే పెళ్లాడతా సినిమాకు పనిచేసే అవకాశం ఇచ్చారట. అదే సినిమాలో రవితేజ చిన్న క్యారెక్టర్‌లోనూ కనిపించారు కూడా. ఆ తరువాత కృష్ణవంశీ రూపొందించిన సిందూరంలో చంటిగా కనిపించిన రవితేజ తనదైన నటనతో అందరి దృష్టిని ఆకర్షించడం, వరుసగా హీరో అఫర్లని దక్కించుకోవడం తెలిసిందే. అయితే ఈ జర్నీలో రవితేజకు సహకరించిన ఓ సీనియర్ నిర్మాత ఉన్నారట. ఆయనే సీనియర్ ప్రొడ్యూసర్ వరాహ నరసింహరాజు అని,చిరంజీవితో రుద్రనేత్ర,కృష్ణతో సర్దార్ కృష్ణమనాయుడు వంటి పెద్ది చిత్రాలు నిర్మించిన నిర్మాత ఆయన అని, ఆయన ఆఫీస్ మద్రాస్‌లో తెలుగు కళాకారులకు ఓ సత్రంలా ఉండేదని తెలిపారు మల్లిడి సత్యనారాయణ. అంతే కాకుండా ప్రొడ్యూసర్ వరాహ నరసింహరాజు భీమవరం రాజుగారు కావడంతో ఎంతో మందికి ఆయన అన్నం పెట్టారన్నారు. రవితేజ కూడా రాజు కావడం, రాజా రవీంద్ర కూడా రాజు కావడంతో ఆయన ఆఫీసుకి చేరేవారు. పొద్దున్నే లేచి రెడీ అయి పని ఏమీ లేకపోతే రవితేజతో పాటు చాలా మంది ఈ రాజుగారి ఆఫీసుకి చేరేవారు.రాజుగారి సినిమాలకు నాతో పాటు క్రాంతి పిక్చర్స్ వారు డిస్ట్రిబ్యూటర్స్ కావడంతో నేను కూడా అక్కడికి వెళ్లేవాడిని. అక్కడే నాకు రవితేజ, రాజా రవీంద్ర పరిచయం అయ్యారు. ఆ తరువాత రవితో నేను బాగా క్లోజ్ అయ్యాను. హీరో అయితే మాకు సినిమా చేయాలని అప్పుడే మాట తీసుకున్నాను. వినాయక్‌ను దర్శకుడిగా అనుకున్నప్పుడు రవితేజనే హీరో. కానీ చెప్పాలని ఉంది సినిమాకు అసోసియేట్‌గా వినాయక్ వెళ్లడంతో రవితేజ ప్రాజెక్ట్ ప్రశ్నార్థకంలో పడింది. ఆ సమయంలో దానికి సాగర్ గారిని డైరెక్టర్‌గా ఫైనల్ చేసుకున్నాం.అలా శిష్యుడితో అనుకున్న ప్రాజెక్ట్ గురువుతో మొదలు పెట్టాం. కానీ దీనికి కథ అందించింది మాత్రం వినాయకే. ఆ తరువాత రవితేజతో మరో సినిమా చేయాలనుకున్నాను. అది ఆలస్యం అవుతూ వచ్చింది. చివరికి భగీరథతో కుదిరింది. అయితే ఈ సినిమా కారణంగా చాలా నష్టపోవాల్సి వచ్చింది. బన్నీ సినిమాకు ఎలాంటి డబ్బులు పెట్టకపోయినా భారీ లాభాల్ని ఆర్జించిన నేను భగీరథతో ఆ వచ్చిన మొత్తాన్ని పోగొట్టుకోవాల్సి వచ్చింది%-% అని ఆనాటి సంగతుల్ని వివరించారు మల్లిడి సత్యనారాయణ

# చిరు కోసం ఒక్క పాటకు అంత ఖర్చు చేశారా?

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న భారీ మైథలాజికల్ యాక్షన్ డ్రామా విశ్వంభర. భారీ ఫ్లాపుల తరువాత చిరు చాలా కేర్ తీసుకుని చేస్తున్న మైథలాజికల్ డ్రామా కావడంతో అందరి దృష్టి ఈ ప్రాజెక్ట్‌పై పడింది. అంతే కాకుండా బింబిసారతో దర్శకుడిగా తొలి హిట్‌ని దక్కించుకున్న యంగ్ డైరెక్టర్ మల్లిడి వశిష్ట చేస్తున్న సినిమా కావడం, చాలా రోజుల తరువాత చిరు యంగ్ డైరెక్టర్‌తో చేస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. గ్రాఫిక్స్ ప్రధానంగా సాగే ఈ మూవీలో అవే ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయట.ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ తరవాత ఈ మూవీ గ్రాఫిక్స్‌పై విమర్శలు వెల్లువెత్తడంతో టీమ్ అలర్ట్ అయి వాటిని చక్కదిద్దే పనిలో పడింది. ఇదిలా ఉంటే ఈ మూవీలోని ఓ పాట కోసం టీమ్ ఏకంగా రూ.6 కోట్లు ఖర్చు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. చిరుపై రామ..రామ అంటూ సాగే గీతాన్నిభారీగా చిత్రీకరించారు. ఈ పాటని ఇటీవల హనుమాన్ జయంతి సందర్భంగా దీనికి సంబంధించిన లిరికల్ వీడియోని విడుదల చేయడం తెలిసిందే. రామజోగయ్య శాస్త్రి రచించగా, కీరవాణి సంగీతం అందించారు.భారీ స్థాయిలో చిత్రీకరించిన ఈ పాటలో 400 మంది డ్యాన్సర్లు, 400 మంది జూనియర్ ఆర్టిస్ట్‌లు, 15 మంది నటీనటులు పాల్గొన్నారు. 4 భారీ సెట్స్‌లో దాదాపు 12 రోజుల పాటు ఈ పాటని చిత్రీకరించారట. సినిమాకు ఈ పాట మెయిన్ హైలైట్‌గా నిలవనుందని ఇన్ సైడ్ టాక్. ఈ పాట కోసం వేసిన భారీ సెట్స్ ఆడియన్స్‌ని మెస్మరైజ్ చేస్తాయట. ఇప్పటికే మేకింగ్ పరంగా ఆలస్యం అవుతూ వస్తున్న ఈ మూవీని జూన్ 24న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.మే నుంచి ప్రమోషన్స్ స్టార్ట్ చేయనున్న మేకర్స్ ఒక్కో లిరికల్ సాంగ్‌ని విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారని తెలిసింది. పాట మినహా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ కోసం ఓ మాస్ సాంగ్‌ని చిరుపై తీయబోతున్నారట. అయితే ఈ పాట కోసం కీరవాణి చేసిన ట్యూన్ చిరుకు నచ్చకపోవడంతో దాన్ని పక్కన పెట్టి మరో మాస్ బీట్‌ని కీరవాణి రెడీ చేస్తున్నారని, అది పూర్తి కాగానే చిరుపై మాస్ స్టెప్పులతో ఈ పాటని షూట్ చేస్తారని తెలిసింది. ఇది ఓ మాస్ ఐటమ్ నంబర్. ఇందులో ఓ స్టార్ హీరోయిన్ మెరవనుందని ఇన్‌సైడ్‌టాక్.



# అడవి బురదలో విజయశాంతి పోరాటం!



లేడీ సూపర్ స్టార్ విజయశాంతి యాక్షన్ సినిమాలకు బ్రాండ్ అంబాసిడర్ గా ఓ వెలుగు వెలిగిన నటి. యాక్షన్ సినిమాలు చేయాలంటే? విజయశాంతితో మాత్రమే సాధ్యమని నిరూపించిన నటి. ముఖ్యంగా కాఖీ స్టోరీల్లో లేడీ సూపర్ స్టార్ అప్పట్లో ఓ పెద్ద సంచలనం. తెరపై కాఖీ పాత్రలకే వన్నె తీసుకొచ్చిన నటి ఆమె. ఈ క్రమంలో యాక్షన్ సన్నివేశాల కోసం ఎలాండి డూప్ లేకుండా నటించేవారు.సన్నివేశం సహజత్వం కోల్పోకూడదని రిస్కీ షాట్లకు సైతం వెనకడుగు వేయని నటి. అలా లేడీ సూపర్ స్టార్ గా అనతి కాలంలోనే పేరు సంపాదించుకున్నారు. ప్రస్తుతం ఆమె వయసు 60కి సమీపిస్తుంది. అయినా కూడా తగ్గేదేలే అంటూ అర్జున్ సన్నాఫ్ వైజయంతి చిత్రంలో నటించినట్లు తెలుస్తోంది. కల్యాణ్ రామ్ హీరోగా నటిస్తోన్న చిత్రంలో విజయ శాంతి కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే.ఈ సినిమా ప్రచారం కోసం విజయ శాంతి కూడా అంతే పవర్ ఫుల్ గానూ కనిపించారు. ప్యాంట్..షర్ట్ ధరించి సినిమాలో పాత్ర ఎలా ఉంటుందో హింట్ ఇచ్చే ప్రయత్నం చేసారు. ఈ సినిమాలో విజయ శాంతి వయసుతో సంబంధం లేకుండా యాక్షన్ సన్నివేశాల్లో నటించినట్లు దర్శకుడు ప్రదీప్ చిలుకూరి రివీల్ చేసారు. ఎలాంటి డూప్ లేకుండా యాక్షన్ సన్నివేశాల్లో నటించారు. సినిమాలో అడివి నేపథ్యంలో ఓ ఎపిసోడ్ ఉంటుంది.ఆ సీన్ కోసం విజయ శాంతి అడవిలో బురదలో రెండు గంటల పాటు అలాగే పడుకుని ఉండిపోయారు. ఆసీన్ పూర్తి చేసి కార్వాన్ లోకి వెళ్లాక ఆమెకు జ్వరం వచ్చింది. అయినా సరే ఆ సీక్వెన్స్ మొత్తం పూర్త య్యేవరకూ అక్కడ నుంచి కదల్లేదు. అంత డెడికేషన్ ఉన్న నటి ఆమె. సినిమా అంటే ఎంత ఇష్టమో మరోసారి అర్దమైంది. సినిమాలో కల్యాణ్ రామ్ తో పోటీ పడి నటించారని అన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM